ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
బుధవారం 3 జనవరి 2018



రైతాంగానికి తీపి కబురు

- యాసంగి సాగుకు సింగూరు జలాలు విడుదల
- 37,500 ఎకరాల్లో వరి పంట
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

4 లో



సింగూరు ప్రాజెక్టు

తేలిన భూముల లెక్కలు

5

ముగిసిన రికార్డుల ప్రక్షాళన

- వ్యవసాయ భూమి 7,37,292.26 ఎకరాలు
- ఖాళీగా ఉన్న సర్కారు భూమి 8,584.10 ఎకరాలు
- పరిష్కారం కాని భూమి 32,821.20 ఎకరాలు
- రికార్డుల నుంచి నాలుగు గ్రామాల తొలగింపు



రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని నారాయణ-ఖేడ్‌లోని నర్సాపూర్‌లో పరిశీలించిన రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి బీ.ఆర్.మీనా (ఫైల్)



జిల్లాలో భూముల లెక్కలు తేలాయి. సెప్టెంబర్ 15న మొదలు పెట్టిన రికార్డుల ప్రక్షాళన సరైన సమయంలోనే నెలాఖరుతో ముగిసింది. జిల్లాలో తొలుత 600 గ్రామాలున్నట్టు రికార్డుల్లో నమోదై ఉన్నది. సర్వేలో నాలుగు గ్రామాలు లేనేలేవని నిర్ధారణ అయింది. అవి సింగూరు నిర్మాణంలో ముంపునకు గురయ్యాయి. సర్వేలో లేని ఈ గ్రామాలను తొలగించారు. దాంతో 596 గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళనకు జిల్లా యంత్రాంగం ముగించింది.

30 ఏళ్లు దాటిన వారికి స్ర్కీనింగ్

- రేపటి నుంచి అసంక్రమిత వ్యాధుల నియంత్రణ సర్వే
- క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత, పక్షవాత వ్యాధుల గుర్తింపు
- ఇంటింటికీ వెళ్లి సర్వే చేయనున్న వైద్య సిబ్బంది

4 లో

గుండె మండిన అన్నదాత!



రోడ్డు లేకపోవడంతో రైతులు ఉపయోగిస్తున్న ఇరుకు దారి

- క్రాప్ హాలిడేకు సన్నద్ధం
- నక్ష రోడ్డు కోసం పదేళ్లుగా పోరాటం
- తప్పని 5.5 కి.మీ. నడక
- రోడ్డు లేక భూములు అమ్ముకుంటున్న వైనం
- 800 ఎకరాలకు దారి కరువు
- మూడు గ్రామాల సరిహద్దు రైతుల అరిగోస

5 లో



క్రాప్ హాలిడే ప్రకటిస్తామంటున్న రైతులు

పందిరి సాగుతో రైతే రాజు

కూరగాయల సాగులో ఆదర్శం.. వెంకటాపూర్ రైతులు



వెంకటాపూర్‌లో పందిరి సాగు పద్ధతిలో సాగు చేసిన సొరకాయ పంట

- ఎకరాలో సాగు.. రూ.1.30 లక్షల ఆదాయం
- వరికి స్వస్తి ఆరుతడి పంటల వైపే అన్నదాతల మొగ్గు
- పొలం వద్దే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- 130 ఎకరాల్లో సాగు

నంగునూరు, జనవరి2: కూరగాయల సాగులో వెంకటాపూర్ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుంచి వచ్చే కొద్దిపాటి నీటితో వరి సాగుచేసి నష్టపోకుండా డ్రిప్, స్ప్రింక్లర్లు, పందిరి సాగుతో కూరగాయలు పండిస్తున్నారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు గడిస్తున్నారు. వెంకటాపూర్‌లో కొన్ని సంవత్సరాలుగా కూరగాయలే అధికంగా పండిస్తున్నారు. వరి సాగు చేయడం వల్ల, ఎండాకాలంలో పంట చేతికి వచ్చే దశలో నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే డ్రిప్, పందిరి సాగు పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఎకరాకు సరిపడే నీటితో బిందుసేద్యంతో నాలుగు ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. ఎకరా సాగుపై ఏటా రూ.1.3 లక్షలు సంపాదిస్తున్నారు.





డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాటా తోట, వృత్తంలో కాకర తోట



టమాటలను ఆటోలో లోడు చేస్తున్న రైతు

పందిరి సాగు

పందిరి సాగు కోసం ఎకరం భూమిలో 180 రాయి కనీలు పాతి, మూడు క్వింటాళ్ల వైరుతో పంది రి అల్లాలి. సుమారు రూ. 1.8 లక్షలు ఖర్చవుతుంది. రూ. లక్ష వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. రూ.80 వేలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. పందిరి సాగు ద్వారా సొరకాయ, బీర, కాకర, టమాటా పండించవచ్చు. ఇలా సాగు చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చు. పందిరి సాగులో మల్చింగ్ విధానం వల్ల పాలిథిన్ కవర్లు పరిచి, హోల్ చేసి ఎండ తగులకుండా విత్తనాలు నాటాలి. దీంతో కలుపు మొక్కల సమస్య ఉండదు. డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేయొచ్చు. ట్రాక్టర్‌తో దున్నేందుకు అనుకూలంగా ఉంటుంది. రైతులు వరి సాగుకు స్వస్తి చెప్పి ఆరుతడి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు లాభాలు పొందవచ్చు. గతంలో కూరగాయలను రైతులు మార్కెట్‌కు వెళ్లి అమ్మేవారు. ప్రస్తుతం వ్యాపారులే రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులకు ఫోన్ చేసి గిట్టుబాటు ధర ఉంటేనే రైతు కూరగాయలను అమ్ముతున్నాడు. రైతు వద్దకే వ్యాపారులు రావడం వల్ల వారికి రవాణా చార్జీలు మిగులుతాయి. వెంకటాపూర్‌లో సుమారు 100మంది రైతులు 130 ఎకరాల్లో మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు విధానంతో కూరగాయలు పండిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా టమాట, సొరకాయ, బీర, మిర్చి, కాకర పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు. ప్రతి రోజూ రైతుల తోటల వద్దకే వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి ట్రాలీ ఆటోల్లో కూరగాయలను తీసుకెళ్తారు. వేర్వేరు కూరగాయలు సాగు చేయడం వల్ల ఒకటి ధర పలుకకున్న మరో దానిపై లాభం పొందవచ్చు.

కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాలి



కూరగాయలు కుళ్లిపోకుండా మండలాల వారిగా కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి. కూరగాయలు పండించే రైతులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అన్ని రకాల కూరగాయలు పండిస్తాం. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లతోపాటు, యంత్రాలు కూడా మంజూరు చేయాలి.

– సురేందర్‌రెడ్డి, రైతు

రైతుకు గిట్టుబాటు లేదు



ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే దశలోనే టమాటా ధర తగ్గి గిట్టుబాటు కావడం లేదు. ఒకప్పుడు రూ. వందకు కిలో పలికిన టమాట ప్రస్తుతం రూ. పది కూడా పలకడం లేదు. ప్రభుత్వం టమాటాకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

– నర్సింలు, రైతు, వెంకటాపూర్

ప్రభుత్వమే మద్దతు ధర కల్పించాలి



ప్రభుత్వం టమాటాకు కుడా మద్దతు ధర కల్పించాలి. మార్కెట్‌లో దళారులు చెప్పిన ధరకే రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అన్ని రంగాల్లో రైతులకే అన్యాయం జరుగుతున్నది. కనీసం కిలో టమాటకు రూ. 25 తక్కువ కాకుండ చెల్లించాలి.

– నర్సింహరెడ్డి, రైతు

చిగురించిన అన్నదాతల ఆశలు

- బిందు, తుంపర సేద్యంతో లాభాల బాటలో రైతన్నలు
- తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుల మొగ్గు

కోహీర్: భూగర్భజలాలు అడగంటుతుండడంతో రైతులు బిందు, తుంపర సేద్యం వైపు మొగ్గు చూపుతున్నారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో రైతులు బిందు సేద్యంతో సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తెలంగాణలో బిందు సేద్యం, తుంపర సాగు విస్తరిస్తున్నది. ఈ తరహా సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేయొచ్చు. మైక్రో ఇరిగేషన్, ఉద్యాన శాఖ సంయుక్తంగా బిందు సేద్యం, తుంపర్ల సాగును ప్రోత్సహిస్తున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గంలోనే వేల ఎకరాల్లో బిందు సేద్యంతో సాగు చేస్తున్నారు. మొక్కకు అవసరయ్యే నీరు మాత్రమే క్రమ పద్ధతిలో అందించే విధానాన్ని సూక్ష్మ నీటి పారుదల పద్ధతి అంటారు. ఇందులో బిందు సేద్యం, తుంపర్ల సేద్యం ముఖ్యమైనవి. బిందు సేద్యం వల్ల నీటితో పాటు విద్యుత్ కూడా ఆదా అవుతుంది. అధిక దిగుబడులు రావడంతోపాటు ఎరువులు, కూలీ ఖర్చులూ తగ్గుతాయి. చీడపీడలు తక్కువగా ఉండడంతో పురుగు మందుల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ పద్ధతి ద్వారా మామిడి, ద్రాక్ష, దానిమ్మ, అరటి, జామతో పాటు వాణిజ్య పంటలైన చెరుకు, మిరుప, అలుగడ్డ, అల్లం, పసుపు, కూరగాయలు, పూల తోటలు సాగు చేసుకోవచ్చు.



డ్రిప్‌తో నిరందిస్తూ సాగు చేసిన బంతిపూల తోట

ప్రభుత్వ ప్రోత్సాహం

ప్లాస్టిక్ పైపుల ద్వారా నీటిని స్ప్రింక్లర్లు, నాజిల్స్ తో మొక్కలపైన స్ప్రే చేయడమే తుంపర సేద్యం. ఈ పద్ధతిలో నూనె గింజలు, వేరుశనగ, కూరగాయ పంటలను పండించొచ్చు. బహుళ ప్రయోజనాలు ఉండడం, ప్రభుత్వ ప్రోత్సాహం లభించడంతో వేలాది మంది రైతులు బిందు సేద్యం, తుంపర సేద్యంపై మక్కువ చూపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులు దరఖాస్తు చేసుకుంటే 100 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఎక్కువ భూమి ఉండే రైతులకు 80శాతం సబ్సిడీ ఇస్తున్నారు. కానీ జీఎస్టీ వల్ల రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు జీఎస్టీ చెల్లింపు కోసం ఎకరానికి అదనంగా రూ. 5,000 ఖర్చవుతుంది.



స్ప్రింక్లర్లతో నీరందిస్తూ సాగు చేస్తున్న ఉల్లిగడ్డ

బిందు సేద్యంతో సత్ఫలితాలు



గతంలో వర్షాలు లేక నీరందక పంటలు చేతికి వచ్చేవి కావు. బిందు సేద్యంతో పరిస్థితి మారింది. మా పొలంలో ప్రస్తుతం అల్లం, ఆలుగడ్డ, టమాట పంటలను బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్నాం. దీంతో నీరు వృథా కాకుండా పంటకు అవసరమైన మేరకే నీరు అందడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.

–సత్యనారాయణ,బిలాల్‌పూర్

జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి



సబ్సిడీపైన డ్రిప్ పరికరాలు అందజేస్తున్నప్పటికీ జీఎస్టీ ప్రభావంతో ఎకరానికి రూ. 5,000 అదనంగా ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తున్నది. దీంతో సన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–సాయిలు, రైతు, నాగిరెడ్డిపల్లి

మూడు కాళ్లతో లేగదూడ జననం


మూడు కాళ్లతో జన్మించిన లేగ దూడ

రాయికోడ్, జనవరి 2: మండలంలోని కుస్నూర్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ముంగి వెంకటరెడ్డికి చెందిన ఆవు మూడు కాళ్ల లేగ దూడకు జన్మనిచ్చింది. సాధారణంగా జన్యులోపం కారణంగా ఇలాంటి లేగ దూడలు జన్మిస్తాయని పశుసంవర్థక శాఖ వైద్యులు తెలిపారు. మూడు కాళ్లతో లేగదూడ జన్మించడం వల్ల నడవడానికి ఇబ్బంది పడుతుందని రైతు వెంకటరెడ్డి తెలిపారు. అయినప్పటికీ మూడు కాళ్లతో లేగదూడ జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం లేగదూడ ఆరోగ్యకరంగా ఉందన్నారు. ఈ లేగదూడను చేసేందుకు ప్రజలు ఆసక్తి కనబర్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సంగారెడ్డి అర్బన్, జనవరి 2: స్విఫ్ట్ వాహనాన్ని డీసీఎం ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం ఉదయం సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట సమీపంలోని హనుమాన్‌గడ్డ వద్ద చోటు చేసుకుంది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి నుంచి ఇస్మాయిల్‌ఖాన్‌పేట వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ వాహనాన్ని ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొన్నది. ఈ ఘటనలో ఫసల్‌వాది గ్రామానికి చెందిన మహేశ్‌కు గాయాలయ్యాయి. మహేశ్ తండ్రి నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ యాదవరెడ్డి తెలిపారు.

పాఠశాలను సందర్శించిన జిల్లా అధికార బృందం

సదాశివపేట రూరల్, జనవరి 2: రాష్ట్ర అధికారుల ఆదేశానుసారం జిల్లా యూ-డైస్ అధికారులు విజయ్ కుమార్, కె.గణేష్ రావు మంగళవారం సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతాన్ని, బోధన విధానాన్ని వారు పరిశీలించారు. పాఠశాల నిర్వహణ తీరు చాలా బాగుందని అధికారులు కితాబిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణను వారు ప్రత్యేకంగా అభినందించారు.

తెల్లాపూర్‌లో వెలుగని వీధి దీపాలు

రామచంద్రాపురం, జనవరి 2: తెల్లాపూర్‌లో సోమవారం రాత్రి వీధి దీపాలు వెలగక ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. గ్రామ కమాన్ నుంచి హుడా కమాన్ వరకు వీధి దీపాలు వెలుగలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నియోజకవర్గంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

- బైపాస్ రోడ్డుపై రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- ప్రమాదాల నివారణకు చర్యలేవి?

జహీరాబాద్ టౌన్, జనవరి 2: రోజురోజుకు వాహనాల వినియోగం పెరిగిపోతుండటంతో రోడ్లపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నియోజకవర్గంలోని ఆయా మార్గాల్లో ఉన్న రోడ్లు ప్రస్తుత పరిస్థితిలో రద్దీగా మారి తరుచుగా ఏదో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జహీరాబాద్ పట్టణం నుంచి ఝరాసంగం వైపు రోడ్డు నిత్యం రద్దీగానే ఉంటుంది. అలాగే, అల్గోల్ వైపు రోడ్డు, మొగుడంపల్లి, మల్‌చెల్మ వైపు రోడ్లపై ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు వివిధ భారీ వాహనాలు కూడా రాకపోకలు కొనసాగిస్తాయి. రోడ్డు దెబ్బతిని వాహనాలు అదుపుతప్పే పరిస్థితుల్లో ప్రమాదాలు చోటుచేసుకునే సంఘటనలు కొన్ని ఉండగా రోడ్లన్నీ రద్దీమయమవ్వై వాహనచోదకుల తప్పిదాల వల్ల మరికొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. జహీరాబాద్ పట్టణం జాతీయ రహదారిపై ఉండడంతో పట్టణ పరిసరాల్లోని గ్రామాల ప్రజలతో పాటు జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల మూలంగా వాహనాల రద్దీ అధికమై ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టణం పక్క నుంచి బైపాస్ రోడ్డును నిర్మించారు. బైపాస్ రోడ్డు నిర్మించినప్పటి నుంచి వాహనాల వేగం పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై దూరప్రాంతాల నుంచి రాకపోకలు కొనసాగించే వివిధ వాహనాలతో పాటు ఈ వాహనాలు కూడా చేరి మరింత రద్దీ ఏర్పడుతోంది. వివిధ కారణాలతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. వాహనాల రద్దీ ఏర్పడుతున్న రోడ్లపై రోడ్డు నియమ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటే ప్రమాదాలు కొంతమేరకు అరికట్టే వీలుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోడ్లపై ప్రయాణించే వాహనాల చోదకులకు కనిపించే విధంగా హెచ్చరిక బోర్డులు, గ్రామాల వద్ద సిగ్నల్లు ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. బైపాస్‌రోడ్డును కలిపే జహీరాబాద్ పట్టణం నుంచి గల రోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్ల ఏర్పాటు చేయడంతోపాటు వివిధ గ్రామాల వద్ద సర్వీసురోడ్లను నిర్మించాలని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పెరుగుతున్న వాహనాల సంఖ్య, వాహన చోదకుల నిర్లక్ష్యం, గ్రామీణ ప్రాంతాలకు గల రోడ్లు పాడయిపోవడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుని విలువైన ప్రాణాలు కోల్పోవడంతో పలు కుటుంబాలు దిక్కులేనివవుతున్నాయి.


రోడ్డు కిందకు దూసుకువెళ్లిన కర్ణాటక ఆర్టీసీ బస్సు (ఫైల్ ఫొటో)


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి (ఫైల్ ఫొటో)

బస్సు కోసం చేయి కోసుకున్న ఇంటర్ విద్యార్థిని

సంగారెడ్డి అర్బన్, జనవరి2: తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఓ విద్యార్థినిఇ చేయి కోసుకున్న సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంది మండలం చిమ్నాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని నారాయణరెడ్డి గారి సింధు సంగారెడ్డిలోని శ్రీతేజ జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. అయితే సంగారెడ్డి నుంచి చిమ్నాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పలుమార్లు ఆర్టీసీ అధికారులకు విద్యార్థిని సింధు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాగా మంగళవారం సింధు మనస్తాపానికి గురై సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద చేయి కోసుకుని రోడ్డుపై బైఠాయించింది. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఒకింత నిరసన తెలిపింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సింధును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ తర్వాత వారి తల్లిదండ్రులకు పోలీసులు సమాచారం అందించారు.


చేయి కోసుకుని రోడ్డుపై బైఠాయించిన ఇంటర్ విద్యార్థిని సింధు

11కేవీ వైర్లు తెగి పడి విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

- బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం

సదాశివపేట, జనవరి 2: తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లు తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ సురేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపూర్‌కు చెందిన కూరగాయల నర్సింలు (35) సోమవారం రాత్రి 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనం పై నిజాంపూర్ గ్రామం నుంచి పిల్ల బాటలో వెంకటాపూర్‌కు వస్తుండగా మార్గంమధ్యలో అత్యంత ప్రమాదకరమైన 11 కేవీ విద్యుత్ వైర్లు తెగి పడి ఉన్నాయి. ఆ విద్యుత్ వైర్లను ఏ మాత్రం గమనించని నర్సింలు తన బైక్‌ను తెగి పడి ఉన్న విద్యుత్ తీగలపై నుంచి పోనిచ్చాడు. దీనితో విద్యుదాఘాతానికి గురై నర్సింలు అక్కడికక్కడే మృతి చెందాడు. నర్సింలు వ్యవసాయ కూలీ. ఆయనకు భార్య జ్యోతి, ఒక ఆడ కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన భర్త ప్రాణాలు కోల్పోయడని మృతుడి భార్య, కుటుంబ సభ్యులు విద్యుత్ అధికారుల ఎదుట ఆందోళన వ్యక్తం చేయడంతో ఆ శాఖ ఏడీ ప్రేమకుమార్ బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.


నర్సింలు మృతదేహం

కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం

- ప్రమాదాలు జరిగినా పట్టని అధికారులు
- తరచూ ప్రమాదాలు

హత్నూర, జనవరి 2: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా హత్నూరలో బాలికల పాఠశాల వద్ద, దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వసతి గృహాల సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమీప దుకాణాల యజమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి జనావాసాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



దౌల్తాబాద్ ఎస్సీ బాలుర వసతి గృహం, పాఠశాల వద్ద కంచె లేకుండా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

‘సింగూరు’ ఆయకట్టు రైతాంగానికి తీపి కబురు

- యాసంగి సాగుకు జలాలు
- 37,500 ఎకరాల్లో వరి పంట
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

పుల్‌కల్‌, జనవరి 2 : ఎట్టకేలకు యాసంగికి సింగూరు జలాలు విడుదల కానున్నాయి. నెల రోజులుగా జలాల కోసం కళ్ల కాయలు కాసేలా ఎదురు చూసిన రైతాంగానికి ప్రభుత్వం తీపి కబురునందించింది. 2016 డిసెంబరు 8న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు యాసంగి సాగుకు సింగూరు జలాలను విడుదలను ప్రారంభించారు. దీంతో యాసంగిలో రైతులు చెరువులు, కుంటలు, కాలువల ద్వారా వరి సాగు చేసి గణనీయంగా దిగుబడులతో రికార్డు సాధించారు. దీంట్లో భాగంగానే ఖరీఫ్‌లోనూ సాగుకు జలాలను అందించారు. తాజాగా యాసంగి ముంచుకొస్తున్నా సింగూరు జలాలు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర కలవరానికి గురయ్యారు. ఖరీఫ్‌ సీజన్‌ ముగిసి రెండు నెలలు పూర్తి కావచ్చినా, జలాలు విడుదల మాట ఎత్తకపోవడంతో యాసంగికి నీళ్లు వస్తాయా లేదా అన్న బెంగతో రైతులు ఉన్నారు. ఇప్పటికే అక్కడక్కడ వ్యవసాయ బోరుబావుల వద్ద వరి నారు పోసుకున్నారు. దమ్ములు చేసుకొని సంక్రాంతి పండుగ నాటి కల్లా వరి నాట్లు పూర్తి చేయాలన్న సంకల్పంతో రైతులు ఉన్నారు. అదను దాటుతుండటంతో ఇంకా సింగూరు జలాలు కాలువల్లోకి విడుదల చేయకపోవడంతో రైతులు నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మొరపెట్టుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులపై రైతుల ఒత్తిడి అధికం కావడంతో వారు ఈ అంశాన్ని ఎమ్మెల్యే బాబు మోహన్‌ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సాగు నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఎలాగైనా యాసంగికి సింగూరు జలాల విడుదల చేయాలంటూ మంత్రికి ఎమ్మెల్యే విన్నవించారు. రెండు పంటలకు నీళ్లందిస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చాల్సిందేనంటూ బాబూమోహన్‌ మంత్రికి విన్నవించారు. దీంతో ఎట్టకేలకు సింగూరు జలాలు విడుదల చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఈ ఏడాది ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుని కళకళలాడింది. అయితే, గడిచిన నవంబరు నెల ప్రథమార్థంలో ప్రభుత్వం సింగూరు జలాలను ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని శ్రీరాంసాగర్‌, మధ్యమానేరు ప్రాజెక్టులకు తరలించింది. దీంతో నీటి మట్టం సగానికి పడిపోయింది. ఈ విషయమై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తో సహ అన్ని రాజకీయ పక్షాలు తీవ్ర ఆందోళన చేశాయి. జలాల విడుదలను ప్రభుత్వం సమర్థించుకున్నది. మిగులు జలాలనే ఇతర ప్రాంతాల అవసరాలకు తరలిస్తున్నామంటూ ప్రకటించింది. ప్రాజెక్టులో ప్రస్తుతం 520.01 మీటర్లకు 15.15 టీఎంసీలు నీరు నిల్వ ఉన్నది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ఎడమ కాలువ కింద 3,700 ఎకరాల ఆయకట్టు సాగుకు అందించనున్నారు. ప్రాజెక్టులో నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడంతో ప్రస్తుతం ఎడమ కాలువ తూము వద్ద నీటి బొట్టు కూడా లేదు. ప్రాజెక్టులో 16 నుంచి 20 టీఎంసీల వరకు నీళ్లుంటే ఎలాంటి ఒత్తిడి లేకుండానే నేరుగా తూము ద్వారా నీళ్లు కాలువలోకి సరఫరా అయ్యేవి. ఇప్పుడూ ఆ పరిస్థితి లేకపోవడంతో ఎత్తిపోతల పథకంపైనే ఆధారపడాల్సి వస్తున్నది. ఇందుకోసం 550 హెచ్‌పీ సామర్థ్యం గల నాలుగు భారీ ఎలక్ట్రిక్‌ మోటార్లను అమర్చారు. నాలుగు ఎలక్ట్రిక్‌ మోటార్లలో ఒక మోటారును స్పేర్‌లో ఉంచి మిగిలిన మూడు మోటార్ల ద్వారా నీటిని పంపింగ్‌ చేయనున్నారు. ఈ మూడు మోటార్ల ద్వారా రోజుకు 370 క్యూసెక్కుల నీటిని ఎడమ ప్రధాన కాలువకు పంపింగ్‌ చేస్తారు. ఆ నీరంతా ఉప కాలువలు, పిల్ల కాలువల ద్వారా పొలాలకు సరఫరా కానున్నాయి. ఇదిలా ఉడగా, కుడి కాలువ ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది.



ఎడమ ప్రధాన కాలువ తూము గేట్లు (నీళ్లులేక బోసిపోయిన ఎడమ ప్రధాన కాలువ)

గడిచిన ఖరీఫ్‌ సీజన్‌లో సదాశివపేట, మునిపల్లి మండలాల్లోని 2,500 ఎకరాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం కుడి కాలువ తూము నుంచి ప్రాజెక్టులో నిల్వ నీరు కిలో మీటరు దూరంలో ఉన్నాయి. వర్షాకాలంలోనే సక్రమంగా కుడి కాలువ నీళ్లు పారలేదని, ఇంకా ఇప్పుడేమి వదులుతారంటూ ఆ ప్రాంత రైతులు నిరసన వ్యక్తం చేశారు. జలాల విడుదలకు సంబంధించి నీటి పారుదల శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

జలాలను విడుదల చేయనున్న ఎమ్మెల్యే

యాసంగి సాగుకు సింగూరు జలాలను విడుదల చేసేందుకు అందోలు శాసనసభ్యుడు డాక్టర్‌ పల్లి బాబుమోహన్‌ హాజరవుతున్నారని నీటి పారుదల శాఖ డిప్యూటీ ఈఈ బాలగణేష్‌ తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రాజెక్టుకు చేరుకుని ఎలక్ట్రిక్‌ మోటార్లను ఆన్‌ చేసి ఎడమ ప్రధాన కాలువలోకి నీటిని వదులుతారని పేర్కొన్నారు. ఎడమ కాలువ ఆయకట్టు కింద 3,700 ఎకరాల సాగుకు సరిపోనూ నీటి విడుదల కొనసాగుతుందన్నారు. ప్రాజెక్టులో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయని, యాసంగి వరి పంట కోతకు వచ్చే దాక నీటి సరఫరా కొనసాగిస్తామని డీఈఈ బాలగణేష్‌ తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే బాబుమోహన్‌ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని సీడీసీ డైరెక్టర్‌ జైపాల్‌ నాయక్‌, టీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌తెలిపారు. ఉదయం 11 గంటలకు శివంపేట జిల్లా పరిషతు ఉన్నత పాఠశాల ప్రహరి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం వెంకటకిష్టాపూర్‌, వెండికోల్‌ గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేస్తారని చెప్పారు. మధ్యాహ్నం 1 గంటకు యాసంగి సాగుకు సింగూరు జలాలను విడుదల చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, టీఆర్‌ఎస్‌ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్

జోగిపేట, జనవరి2: ఉమ్మడి మెదక్‌ జిల్లా ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ఈటల రాజేందర్‌ ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీహెచ్‌.ప్రభాకర్‌ రెడ్డి, రమేశ్‌ కోరిక మేరకు మంత్రి, మంగళవారం తన అధికారిక నివాసంలో క్యా లెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎంపీటీసీల ఫోరం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ఆర్‌డీఎంఏ ఆకస్మిక తనిఖీ



16వ వార్డులో నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న ఆర్డీఎంఏ

జోగిపేట, జనవరి2: అందోలు–జోగిపేట నగరపంచాయతీ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని రీజియనల్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ మున్సిపల్‌ అడ్మినిస్ట్రేషన్‌ (ఆర్‌డీఎంఏ) షాహిద్‌ మసూద్‌ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్దియా పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ, బిల్లులు చెల్లించడం లేదంటూ పలు వురు లబ్ధిదారులు, కౌన్సిలర్లు ఆర్‌డీఎంఏ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఆర్‌డీఎంఏ షాహిద్‌ మసూద్‌ జోగిపేట బల్దియా కార్యాలయానికి చేరుకుని, రికార్డులను తనిఖీ చేశారు. స్వచ్ఛభారత్‌ మిషన్‌ కింద ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని ఏయే దశల్లో ఉన్నాయన్న విషయాన్ని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. పట్టణంలోని 13, 16 వార్డుల పరిధిలోకి వచ్చే దోబీ గల్లీకి చేరుకున్న ఆర్‌డీఎంఏ, అక్కడ వివిధ దశల్లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం, బిల్లుల గురించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేసి, వారి సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆర్‌డీఎంఏ తెలిపారు. ఆయన వెంట మున్సిపల్‌ కమిషనర్‌ అంబదాస్‌ రాజేశ్వర్‌, ఎస్‌బీఎం ప్రత్యేకాధికారి సుజాత, ఏఈ మహేశ్‌, సిబ్బంది ఉన్నారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల నిరసన

- ఓపీ సేవలు నిలిపేసి ‘బ్లాక్‌ డే’గా నిరసన



సంగారెడ్డిలోని ఐఎంఏ హాల్‌లో నిరసన తెలుపుతున్న వైద్యులు

సంగారెడ్డి అర్బన్‌, జనవరి2 : ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్‌ కౌన్సిల్‌ ఆఫ్‌ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న నేషనల్‌ మెడికల్‌ కమిషన్‌ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం ఐఎంఏ వైద్యులు నిరసన తెలిపారు. ఐఎంఏ దేశవ్యాప్త పిలుపు మేరకు సంగారెడ్డిలోని ఐఎంఏ హాల్‌లో బిల్లుకు వ్యతిరేకంగా వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి ‘బ్లాక్‌ డే’గా నిరసన తెలిపారు. అంతే కాకుండా సంగారెడ్డిలోని అన్ని ప్రైవేట్‌ ఆస్పత్రుల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ సేవలు నిలిపేశారు.

ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయనిర్మల, డాక్టర్‌ కిరణ్‌కుమార్‌ మాట్లాడుతూ కొత్త బిల్లు వల్ల వైద్య వృత్తిపై అవగాహన లేని వైద్యేతరులకు చోటు కల్పించడం వల్ల వైద్యరంగంపై అజమాయిషీ చేసే అధికారం వస్తుందన్నారు. దీంతో వైద్య వృత్తికి భంగం కలిగి ప్రజారోగ్యం కుంటుపడుతుందన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలో 60శాతం ఫీజు పెంచుకునే అవకాశం కల్పించారని, అయితే వైద్య వృత్తి మరింత వ్యాపారమయమౌతుందని అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా వైద్య విద్య ప్రమాణాలు క్షీణిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుర్వేద, హోమియోపతి విద్యార్థులకు ఒక సంవత్సరం బ్రిడ్జి కోర్స్‌ నిర్వహించి అల్లోపతి వైద్యం చేయడానికి అవకాశం కల్పించడం వల్ల వైద్య ప్రమాణాలు క్షీణిస్తాయన్నారు.

గతంలో ఎంసీఐలో ఉన్న లోపాలను సరిదిద్ది దాన్నే కొనసాగించాలని, లేనిచో ఎన్‌ఎంసీలోని లోపాలను సవరించి కొత్త చట్టం తేవాలని ఐఎంఏ కోరుతున్నదని వారు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా కోశాధికారి డాక్టర్‌ స్వామిగౌడ్‌, సభ్యులు డాక్టర్లు శ్రీధర్‌, అపర్ణ, వినోద్‌, చక్రపాణి తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి అసంక్రమిత వ్యాధుల నియంత్రణ సర్వే

- 30 ఏళ్లు దాటిన వారికి స్క్రీనింగ్‌
- ఇంటింటికీ వెళ్లి

సర్వే చేయనున్న వైద్య సిబ్బంది

సంగారెడ్డి అర్బన్‌, జనవరి 2 : జిల్లాలో 30 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్‌, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత వ్యాధుల లక్షణాలు గుర్తించేందుకు ఈ నెల 4 నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు వైద్య ఆరోగ్య శాఖ సర్వే చేయనుంది. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్‌లో భాగంగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ (నాన్‌ కమ్యూనికేబుల్‌ డిసీస్‌) సర్వే చేయాలని నిర్ణయించింది. జాతీయ క్యాన్సర్‌ మధుమేహం గుండె సంబంధిత వ్యాధులు పక్షవాత నివారణ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది స్క్రీనింగ్‌ చేయనుంది. బ్లడ్‌ టెస్ట్‌, బీపీ చెకప్‌, శరీరంపై పుండ్లు తదితర వాటి పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేసి వ్యాధి లక్షణాలు ఉంటే సంబంధిత పీహెచ్‌సీ వైద్యుడి వద్దకు రెఫర్‌ చేస్తారు. పీహెచ్‌సీ పరిధిలోని సబ్‌సెంటర్ల వారిగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈనెల 4వ తేదీన ఈ సర్వేను ప్రారంభించనున్నారు. జిల్లాలో 30 ఏళ్ల వయస్సు కలిగిన వారు 5.16లక్షల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రతి ఇంటికి వెళ్లి 30 ఏళ్లు దాటిన వారికి స్క్రీనింగ్‌ చేస్తారు. సర్వేలో వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉంటే దగ్గరలోని ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తారు. ముఖ్యంగా ఎన్‌సీడీ సర్వేలో నోటి క్యాన్సర్‌, రొమ్ము క్యాన్సర్‌, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌, మధుమేహ, గుండె, పక్షవాత పరీక్షలు చేయనున్నారు. వైద్యులు ప్రాథమికంగా వ్యాధి ఉన్నట్లు నిర్ధారిస్తే హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్‌ ఆస్పత్రిలో చికిత్స అందించనున్నారు. వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించనుంది. అంతేకాకుండా వారికి ప్రతి నెల 104 ద్వారా మందులు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా రోగుల అవసరాల నిమిత్తం జిల్లాలో 52 మంది స్టాఫ్‌ నర్సులు, ఆరుగురు కౌన్సెలర్లు, ఆరుగురు ల్యాబ్‌ టెక్నిషియన్లను నియమించారు. ఎన్‌సీడీ కార్యక్రమానికి కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్‌, 7మంది ప్రోగ్రాం ఆఫీసర్లు ఉంటారు. వీరి సమక్షంలో జిల్లాలో ఎన్‌సీడీ సర్వే కార్యక్రమం కొనసాగుతుంది.

ప్రజలు సహకరించాలి

– గాయత్రీదేవి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

ఎన్‌సీడీ సర్వేకు ప్రజలందరు సహకరించాలి. ఇది మంచి కార్యక్రమం. క్యాన్సర్‌, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ వంటి వ్యాధుల నియంత్రణ కోసం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్‌ చేస్తారు. వ్యాధి నిర్ధారణ అయిన వారి కోసం ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందించనుంది.

తేలిన భూముల లెక్కలు

- ముగిసిన రికార్డుల ప్రక్షాళన
- వ్యవసాయ భూమి 7,37,292.26 ఎకరాలు
- ఖాళీగా ఉన్న సర్కారు భూమి 8,584.10 ఎకరాలు
- పరిష్కారం కాని భూమి 32,821.20 ఎకరాలు
- రికార్డుల నుంచి తొలగించిన నాలుగు గ్రామాలు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

సంగారెడ్డి జిల్లాలో భూముల లెక్కలు తేలాయి. గత సెప్టెంబర్ 15న మొదలు పెట్టిన రికార్డుల ప్రక్షాళన షెడ్యూలు ప్రకారం నెలాఖరుతో ముగిసింది. భూముల లెక్కలైతే తేలాయి కానీ ఇంకా కొన్ని గ్రామాల్లో భూముల వివరాలను గుర్తించాల్సి ఉన్నది. ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

నాలుగు గ్రామాల తొలగింపు

జిల్లాలో తొలుత 600 గ్రామాలున్నట్టు రికార్డుల్లో నమోదై ఉన్నది. రికార్డుల ప్రక్షాళన ప్రారంభించే ముందు కూడా జిల్లాలోని 600 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాల్సి ఉన్నట్టు జిల్లా యంత్రాంగం గుర్తించింది. అయితే రికార్డుల ప్రక్షాళన కొనసాగుతున్న క్రమంలో నాలుగు గ్రామాలు లేనేలేవని నిర్ధారణ అయింది. ఈ గ్రామాలు సింగూరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల ప్రజలను అప్పట్లోనే పునరావాస కార్యక్రమంలో భాగంగా ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆ రకంగా ముంపునకు గురయిన గ్రామాలు మునిపల్లి మండలంలోని రామచంద్రాపురం, రేకులపాడు, పుల్కల్ మండలంలోని హున్నాపూర్, శేరిపెద్దారెడ్డిపేటలున్నాయి. తాజాగా సాగిన రికార్డుల ప్రక్షాళనలో లేని ఈ గ్రామాలను తొలగించారు. దాంతో జిల్లాలోని 596 గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళనకు జిల్లా యంత్రాంగం ముగించింది.

మొత్తం 10,90,812.34 ఎకరాలు

జిల్లాలో మొత్తం భూమి 10,90,812.34 ఉన్నట్టు యంత్రాంగం గుర్తించింది. ఈ భూమిని పరిశీలించిన రెవిన్యూ అధికారులు ఇందులో 10,57,991.14 ఎకరాలు ఎలాంటి వివాదం లేకుండా ఉన్నట్టు తేలింది. 32,821.20 ఎకరాల భూమికి సంబంధించి వివరాలు గుర్తించాల్సి ఉన్నది. అలాగే జిల్లాలోని భూములకు సంబంధించి రికార్డుల్లో ఉన్న 6,65,483 సర్వే నంబర్లను అధికారులు పరిశీలించారు. ఇందులో 6,46,193 సర్వే నంబర్లు సక్రమంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కాగా, 19,290 సర్వే నంబర్లు వివాదాస్పదంగా ఉండడంతో పరిష్కరించలేదని తెలిసింది.

వ్యవసాయ భూమి 7,37,292.26 ఎకరాలు

జిల్లాలో 7,37,292.26 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్టు అధికారులు తేల్చారు. ఇందులో 81,196.22 ఎకరాలు పట్టా భూమి కాగా, 85,689.23 ఎకరాలు ప్రభుత్వ భూమిగా అధికారులు గుర్తించారు. 90,218.13 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు కేటాయించారు. ఈ భూమి ఇప్పుడు వారి దగ్గరే ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఇంకా 8,584.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నది. ఇక అటవీ భూములు 46,163.01 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దేవాలయ భూములు 1,374.05 ఎకరాలుగా, వక్ఫ్ భూములుగా 7,384.29 ఎకరాలుగా ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు.

వివాదాల్లో ఉన్న భూములు

రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అధికారులు పరిష్కరించని భూములు వివాదాస్పదంగా ఉన్నట్టు నిర్ధారించారు. ఇందులో 8,786.11 ఎకరాల భూములు సివిల్ కోర్టు కేసుల్లో ఉండగా, 2,512.28 ఎకరాలు రెవిన్యూ కోర్టుల్లో ఉన్నాయి. అలాగే అటవీ, రెవిన్యూ సరిహద్దుల వివాదంలో 5,524.12 ఎకరాలున్నాయి. సాదా బైనామాలకు సంబంధించి 378.30 ఎకరాలు ఉండగా, ప్రభుత్వ శివారు జమెదారి భూములు 137.31 ఎకరాలున్నాయి. పీఓటీ కేసుల్లో 3,344.29 ఎకరాలుండగా, కుటుంబాల మధ్య, సర్వేనంబర్లు తదితర తగాదాల్లో 2011.08 ఎకరాలున్నట్టు గుర్తించారు.

కంప్యూటర్‌లో వివరాల నమోదు

రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన భూముల సర్వే వివరాలన్నిటిని అధికారులు కంప్యూటరైజేషన్ చేసే పనిలో ఉన్నారు. త్వరలోనే వీటిని కంప్యూటరీకరించి, ఇక భూముల వివరాలన్నీ పక్కాగా ఉండేటట్టు చూస్తామని అధికారవర్గాలు తెలిపాయి. గుర్తించిన అటవీ, దేవాలయ, వక్ఫ్ భూములను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆ వర్గాలు తెలిపాయి.

గుండె మండిన అన్నదాత!

- క్రాప్ హాలీడేకు సన్నద్ధం
- నక్ష రోడ్డు కోసం పదేళ్లుగా పోరాటం
- తప్పని 5.5 కి.మీ. నడక
- రోడ్డు లేక భూములు అమ్ముకుంటున్న వైనం
- 800 ఎకరాలకు దారి కరువు
- మూడు గ్రామాల సరిహద్దు రైతుల అరిగోస



ఉపాధి హామీలో కల్వర్టు వేయకుండా మర్చిపోయిన దారిని చూపిస్తున్న రైతులు



పంట పొలాలకు వెళ్లే ఇరుకు దారిని చూపుతున్న రైతులు

కంది, జనవరి 2 : నక్షలో ఉన్న దారి కోసం స్థానిక రైతులు పదేళ్లుగా పోరాడుతున్నా వారిపై ఎవరూ దయచూపించడంలేదు. దీంతో వారు విసిగిపోయి.. ఇక వ్యవసాయం చేయడం మా వల్లకాదంటూ క్రాప్‌హాలీడేను ప్రకటిస్తామని హెచ్చరిస్తున్నారు. అయినా జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు అటువైపుగా వెళ్లడం లేదు. ఇక చెప్పుకునే దిక్కు లేక ఉన్న భూములు అమ్ముకుని ఊరు వదిలి వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారు. 800 ఎకరాలకు చెందిన సుమారు 450 మంది రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

కంది మండలం చెర్యాల, కలివేములు, కాశీపూర్ గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కాశీపూర్ గ్రామ సర్వే నంబర్ 124, 128/3, 137, కలివేముల శివారులోని నక్షలో ఉన్న సర్వే నెంబర్ 147, 148, 151, చెర్యాల శివారులోని నక్ష ప్రకారం 238, 237, 242లో పొలాలకు రోడ్డు మార్గం వేయాల్సి ఉన్నది. కొందరు బడా భూస్వాము లు జేసీబీలతో రోడ్డును ఇష్టానుసారంగా తవ్వి కబ్జాలు చేస్తూ పేద రైతులకు అన్యాయం చేశారన్న ఆరోపణలున్నాయి. దీంతో నక్షలోని రోడ్డు పూర్తిగా మారిపోయింది. మధ్యలో కొంత భాగం ఇరుకిరుకుగా మారింది. ఒకరు నడిస్తేనే ఇబ్బందిగా ఉన్న రోడ్డులో పండించిన పంటను ఎలా తీసుకెళ్లాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. వెంకటలక్ష్మమ్మ ప్రధాన ద్వారం వరకు వ్యవసాయ భూముల నుంచి ఐదున్నర కిలోమీటర్ల దూరం ఉంటుందని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే జిల్లా యంత్రాంగం దృష్టికి తమ సమస్య తీసుకెళ్లినప్పటికి పరిష్కారం జరగడం లేదంటున్నారు.

దారి మళ్లిన ఉపాధి పనులు

కాశీపూర్, కలివేముల, చెర్యాల గ్రామాల శివారు భూములకు సంబంధించిన రోడ్డు పనులను రెండేళ్ల క్రితం ఉపాధి పనిలో భాగంగా చేపట్టారు. నక్షలో ఉన్న రోడ్డును దారి మళ్లించి మధ్యలోనే నిలిపివేశారు. రోడ్డు మధ్యలో ఆగిపోవడంతో ఎడ్లబండ్లు, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం రైతులు కాలినడకన వెళ్లాలన్నా ఇబ్బందిగా మారింది. ఈ సమస్యకు ప్రధానంగా నక్షలోని రోడ్డును తారుమారు చేయడమేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కనిపిస్తున్న కొద్దిపాటి రోడ్డు కూడా అధ్వాన్నంగా మారగా కల్వర్టులు వేయడం మరిచారు. వర్షాకాలం వస్తే రోడ్డు దాటే పరిస్థితి గగనమే. ఐదున్నర కిలోమీటర్ల నరకయాతన పడలేక కాశీపూర్ నుంచి వెళ్లాలంటే 10 కిలోమీటర్లు చుట్టూ తిరిగి పోవాల్సిందే. కొందరు సాహసం చేసి పంటను తీసుకుని వెళ్తుండగా ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన సందర్భాలున్నాయి.

క్రాప్ హాలిడేకు సన్నద్ధం

మూడు గ్రామాల శివారు నక్ష రోడ్డు లేకపోవడంతో రైతులు పంటల సాగుకు సెలవు ప్రకటించేందుకు సన్నద్ధమవుతున్నారు. పదేళ్ల పాటు వేచి చూసి విసుగెత్తిపోయామని, ఇక ఓపిక నశించిందని బాధితులు వాపోతున్నారు. అయినా స్పందన రాకుంటే పొలాలను అమ్మేసి వలసలకు వెళ్తామంటున్నారు.

కమ్మలు అమ్మి రోడ్డు వేసుకున్నా

–బొబ్బిలిగామ ఆగమయ్య, రైతు



నాకున్న 10 ఎకరాల భూమికి దారి లేకపోతే భార్య చెవి కమ్మలు అమ్మి కొంత వరకు మట్టితో రోడ్డు వేసుకున్న. పత్తి వేసి వ్యవసాయం చేస్తున్న. నక్షలో ఉన్న రోడ్డు వేస్తే తప్ప మాకు న్యాయం జరగదు. ఇప్పటికైనా అధికారులు స్పందించిరోడ్డు వేసి పంటలను కాపాడాలి.

వ్యవసాయం బంద్ చేస్తాం

– రైతు పడమటి కిష్టయ్య



సర్వే నంబర్ల ప్రకారం నక్షలో ఉన్న రోడ్డు కచ్చితంగా వేయాలి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకుంటలేరు. వేయకపోతే వ్యవసాయం బంద్ చేసి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాం.

భూ ప్రక్షాళనలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు

- రెవెన్యూ ఉద్యోగుల సేవలు మరువలేనివి
- జిల్లా కలెక్టర్, జేసీ

సంగారెడ్డి రూరల్, జనవరి 2 : జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో రాత్రీ పగలు తేడా లేకుండా సేవలందించినందుకుగాను రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చిందని, కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులు ఎంతో శ్రమించి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపుతీసుకొచ్చారని అభినందించారు. అనంతరం రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు మూడు నెలలుగా అహర్నిశలు కృషి చేసి రాష్ట్రంలోనే జిల్లాకు పేరు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మ రాములు, నాయకులు షఫీ, విజయ్‌కుమార్, వరప్రసాద్, శ్రీనివాస్, వీరేశం, బాలరాజు, దశరథ్ సింగ్, విజయ్‌కుమార్, గుండెరావు, ఉమర్ పాశ, కిశోర్, నాగరాజు పాల్గొన్నారు.

సంచార పశువైద్య సేవల్లో రాష్ట్రంలోనే 'ఖేడ్' భేష్

– జిల్లా సమన్వయ కర్త సురేశ్



సిబ్బందిని అభినందిస్తున్న జిల్లా సమన్వయ కర్త సురేశ్ కుమార్ , జిల్లా మేనేజర్ జాన్ శాహేద్

నారాయణఖేడ్, జనవరి 2: సంచార పశువైద్య శాలల ద్వారా సేవలు అందించడంలో రాష్ట్రంలోనే నారాయణఖేడ్, జహీరాబాద్ వైద్య శాలల సిబ్బంది ప్రథమ స్థానంలో ఉన్నారని జిల్లా సమన్వయ కర్త సురేశ్ కుమార్, జిల్లా మేనేజర్ జాన్‌షాహేద్ అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ వచ్చిన సందర్భంగా ఆయన విలేకరుతో మాట్లాడుతూ మూగజీవాలకు వైద్యసేవలందజేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా ఐదు కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గాలలోని సంచార వైద్యశాలల ద్వారా మూగ జీవాలకు వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. ఖేడ్ జహీరాబాద్ కేంద్రాల ద్వారా వైద్య సేవలు అధిక సంఖ్యలో అందాయని, జహీరాబాద్‌లో 1,650 పశువులకు, ఖేడ్‌లో 1,627 పశువులకు చికిత్సలు అందించినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ విషయాలను తెలిపారన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక సంచార పశువైద్యశాల వైద్యురాలు శివమంగళ, సిబ్బంది శ్రీకాంత్, అమర్, ప్రవీణ్‌లను అభినందించారు.

సీనియర్ క్రీడాకారులు యువకులను తీర్చిదిద్దాలి

▸▸ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ▸▸సీనియర్ క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందజేసిన ఎమ్మెల్యే ▸▸ 4,5 తేదీల్లో మంచిర్యాలలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

పటాన్‌చెరు, జనవరి 2: సంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజన్, వెటరన్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ క్రీడాకారులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ట్రాక్ సూట్లను బహూకరించారు. ఈ నెల 4, 5 తేదీల్లో మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి పోటీలు (అథ్లెటిక్స్) జరగనున్నాయి. ఈ పోటీల్లో 40సంవత్సరాల నుంచి 70ఏళ్ల వృద్ధుల వరకు పాల్గొనే అవకాశం ఉంది. సంగారెడ్డి జిల్లా నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వెడుతున్న 150 మంది సీనియర్ , వెటరన్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో ట్రాక్ సూట్లను, ఇతర క్రీడా సామగ్రిని అందజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి ఘనంగా సన్మానం చేయనున్నట్లు తెలిపారు. మంచిర్యాలలో జరిగే పోటీల్లో గెలుపొంది, తెలంగాణలోనే జిల్లా ప్రతిష్ఠను పెంచాలని ఆశించారు. సీనియర్ క్రీడాకారులు తమ ప్రతిభతో యువకులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫయిమ్, ప్రధాన కార్యదర్శులు ఇక్బాల్, సామ్యూల్, శంకర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి పద్మిని, అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పీఆర్టీయూ నాయకులు

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ నాయకమ్మ, రాములు, వనజ మంగళవారం ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



సీనియర్ క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చెన్నారెడ్డి



గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న చెన్నారెడ్డి

రామచంద్రాపురం, జనవరి 2: రామచంద్రాపురం మండల టీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు చెన్నారెడ్డి తెలుగు రాష్ట్రాల గవర్నర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆశీర్వాదంతో ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెన్నారెడ్డి పేర్కొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న గాలి అనిల్‌కుమార్

పటాన్‌చెరు: రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావుకు పటాన్‌చెరు పారిశ్రామిక వాడ టీఆర్ఎస్ నాయకులు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ నేతృత్వంలో పార్టీ నాయకులు మంత్రిని కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పి.బసవేశ్వర్, నాయకులు నాగనోల్లమల్లేష్ ఉన్నారు.

ఎస్ఐకి సన్మానం

హత్నూర, జనవరి 2: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం హత్నూర ఎస్ఐ రాజేష్‌నాయక్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎస్ఐని కలిసి సన్మానం చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్యామ్, కృష్ణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ రాజేష్‌నాయక్‌ను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

పైపు పగలడంతో సరఫరా అవుతున్న కలుషిత నీరు

రామచంద్రాపురం, జనవరి 2: మండల పరిధిలోని బండలగూడ గ్రామంలో తాగు నీటి పైప్‌లైన్ పగలడంతో గ్రామంలో కలుషిత తాగునీరు సరఫరా అవుతుంది. గ్రామంలోని ఐలా పారిశ్రామిక వాడలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమిస్తూ నిర్మాణానికి పూనుకున్నాడు. గతంలో వేసిన పైప్‌లైన్ రోడ్డుకు దగ్గర్లో ఉండటంతో తాగా నీటి పైప్‌లైన్ ధ్వంసమైంది. ఫలితంగా తాగు నీరు కలుషితమై ప్రవహిస్తుంది. అసలే గ్రామంలో అరకొరగా తాగునీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం గ్రామంలో ప్రవహిస్తున్న నీరు కలుషితమై సరఫరా కావడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ ధ్వంసం కారణంగా ఆరు రోజులుగా నేతాజీనగర్, బాలాజీ నగర్ కాలనీలకు తాగు నీరు సరఫరా కావడం లేదు. అనుమతులు లేకుండా తవ్వకాలను చేపట్టి, పైప్‌లైన్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



పగిలిన తాగు నీటి పైపులైను

జిల్లా అధికారులను కలిసిన హత్నూర సర్పంచ్

హత్నూర, జనవరి 2: మండల కేంద్రమైన హత్నూర గ్రామ సర్పంచ్ బాదె జయశ్రీ శివ శంకర్‌రావు మంగళవారం జిల్లా అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాణిక్‌రాజ్ కన్నన్, ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, డీపీవో వెంకట్‌రెడ్డి, జేసీ వెంకటేశ్వర్లును కలిసి మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. హరితహారంలో గ్రామంలో పెట్టిన మొక్కల కోసం ట్రీగార్డులు మంజూరు చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరినట్లు పేర్కొన్నారు.

'పునరావాస ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి'

జిన్నారం, జనవరి 2: దాచారం పునరావాస ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్ అన్నారు. మంగళవారం కిష్టాయ్యపల్లి శివారులో దాచారం పునరావాస కేంద్రం వద్ద నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారుల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి మాజీ సర్పంచ్ ప్రకాశంచారి కుర్చీలు, టేబుల్, ప్యాన్లను బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, సర్పంచులు ప్రభావతి, మంజుల, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

ఈపాస్ ద్వారా ఎరువుల విక్రయం ప్రారంభం

జోగిపేట రూరల్, జనవరి2: రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు జోగిపేలో ఈపాస్ యంత్రం ద్వారా ఎరువుల విక్రయం ప్రారంభమైంది. మంగళవారం పట్టణంలోని మన గ్రోమోర్‌తో పాటు పలు ఎరువుల దుకాణాల్లో, రైతులకు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించారు. ఆధార్ నంబర్ అనుసంధానిత ఈపాస్ యంత్రంపై రైతు తన వేలి ముద్రను యంత్రం ఓకే అన్న తరువాతే ఎరువులను విక్రయిస్తామని సిబ్బంది తెలిపారు.

'సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి'

జిన్నారం, జనవరి 2: ఆధునిక పద్ధతులు అవలంభించి పంటల సాగును చేపట్టాలని ఆత్మకమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మాధారంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి సాల్మాన్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పంట పొలాల్లో పర్యటించారు. ప్రస్తుత సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలు, ఆధునిక పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



మాధారం పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

వట్‌పల్లి, జనవరి 2: పీఆర్టీయూ నూతన 2018 క్యాలెండర్‌ను మంగళవారం మండల వనరుల కేంద్రం వద్ద పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణ, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సిద్దేశ్వర్, లక్ష్మణ్, దిగంబర రావు, సత్యనారాయణ పాల్గొన్నారు

టీపీఎస్ బొల్లారం గ్రామ ప్రధాన కార్యదర్శిగా కళావతి

జిన్నారం, జనవరి 2: బొల్లారం గ్రామ ప్రైవేటు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా కళావతి నియమితులయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సతీమణి యాదమ్మ చేతుల మీదుగా కళావతికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమల్ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం మండల కన్వీనర్ ప్రమీల, నాయకులు నగేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ

కందిలో అక్రమంగా చెట్ల నరికి వేత

» విచ్చల విడిగా కట్టెల అమ్మకాలు

కంది, జనవరి 2: చెట్ల అక్రమ నరికి వేత జోరుగా సాగుతుంది. అనుమతి లేకుండా చెట్లను తొలగిస్తూ విచ్చల విడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. కంది మండల పరిధిలోని చెర్యాల, కలివేముల, కాశీపూర్, ఉత్తర్‌పల్లి, ఆరుట్ల, కంది తదితర గ్రామాల్లో అనుమతులు లేకుండా చెట్ల నరికివేత జోరుగా సాగుతోంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కొందరు చెట్లను నరికి అక్రమంగా రవాణా చేస్తున్నారు. మండల కేంద్రమైన కంది నుంచి ఓడీఎఫ్‌కు వెళ్లే ప్రధాన రహదారి గుండా ఈ అక్రమ నరికివేత కొనసాగుతోంది. నరికిన చెట్లను కాంట్రాక్టర్లు, లారీల్లో బహిరంగంగానే తీసుకువెళ్తున్న పట్టించుకునే వారు కరువయ్యారు. కొందరు కలప వ్యాపారులు రైతులతో రహస్యంగా బేరాలు కుదుర్చుకుని నిబంధనలకు వ్యతిరేకంగా చెట్లను నరికివేస్తూ రోడ్లపైనే ఉంచి వాటిని కొనుగోలు చేయడం అధికారుల పని తీరుకు అద్దం పడుతుంది. ఇంత జరుగుతున్నా అటవీ శాఖ అధికారులు అక్రమ కలప వ్యాపారంపై దృష్టి సారించి నిఘాను ముమ్మరం చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. ఇదిలా ఉంటే సంగారెడ్డి, పటాన్‌చెరు, సదాశివపేటకు చెందిన కొందరు కట్టెల మిషన్ వ్యాపారులు ఈ అక్రమ తరలింపునకు ప్రధాన కారకులుగా చెబుతున్నారు.


చెర్యాల గ్రామ శివారులో చెట్లను నరికి రోడ్డు పక్కన ఉంచిన దృశ్యం

ఒక పక్క హరితహారం...

మరో పక్క చెట్ల నరికి వేత

హరితహారం పేరుతో ప్రభుత్వం ఒక పక్క కోట్ల రూపాయల ఖర్చు పెట్టి మొక్కలను నాటిస్తోంది. దీనికి భిన్నంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చెట్లను అక్రమంగా తొలగిస్తున్నారు. మొక్కలను నాటిన వారు ఉన్న చెట్లను కాపాడలేకపోతే ఇక మొక్కల పెంపకానికి అర్థమేంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. హరితహారం కోసం వస్తున్న చైతన్యం, తొలగిస్తున్న చెట్ల విషయంలో ఎందుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చైతన్యం తీసుకువస్తున్న అధికారులు, ప్రజలు చెట్లను నరికి వేస్తే జరిగే అనర్థాలపై కూడా అవగాహన కల్పిస్తే అక్రమ చెట్ల నరికి వేత ఘటనలను నివారించగలుగుతామని వారు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ అనుమతి లేని చెట్ల నరికివేతపై అధికారులు దృష్టి సారిస్తే బాగుంటుందంటున్నారు.

టీఆర్‌ఎస్ యువజన విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి అర్బన్, జనవరి 2: టీఆర్ఎస్ యువజన విభాగం సంగారెడ్డి పట్టణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, అన్వేష్, మోహన్ సింగ్, రాజు నాయక్, వీరేశ్ చారి, వాజిద్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్‌ను కలిసిన పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు

సంగారెడ్డి అర్బన్, జనవరి 2: తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మంగళశారం జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారుల సంఘం నాయకులు దేవదాస్, నాగేశ్వర్‌రావు, సుజాత నాయక్, సంధ్యా వెంకటేశం, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శులు వాణి, పద్మ, శారద, నందీశ్వర్, ఖాజామోయినోద్దీన్, డీపీవో కార్యాలయ సిబ్బంది, ధర్మవీర్, మహేందర్, విక్రమ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

మాందాపూర్‌లో టీజేఏసీ రైతు అధ్యయన యాత్ర

కొండాపూర్, జనవరి 2: మాందాపూర్‌లో మంగళశారం టీజేఏసీ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్, డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి, మండల కో కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నీలిదండు రాష్ట్ర అధ్యక్షుడు కె.నరేశ్, సదాశివపేట కోఆర్డినేటర్ అనిల్ పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు సకాలంలో విత్తనాలు అందడం లేదని, పత్తి పంటకు సరైన దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు టీజేఏసీ నాయకులకు తెలియజేశారు. రైతులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా టీజేఏసీ నాయకులు రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ రైతు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎం.గోపాల్, ఉపాధ్యక్షులుగా ఎం.శాంతమ్మ, జానయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నమొల్ల లాలయ్య, కార్యదర్శిగా ఎం.సిద్ధయ్య, ప్రచార కార్యదర్శిగా టి.రాములు, కోఆర్డినేటర్‌గా జి. పద్మమ్మ ఎన్నికయ్యారు.


రైతుల సమస్యలను తెలుసుకుంటున్న టీజేఏసీ నాయకులు

జేసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మానసిక వికలాంగులు


జేసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సబిత పాఠశాల విద్యార్థులు

సంగారెడ్డి రూరల్, జనవరి 2: సంగారెడ్డిలోని సబిత పాఠశాలకు చెందిన మానసిక వికలాంగులు మంగళవారం జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ అసోసియేషన్ సభ్యులకు, జిల్లా సంక్షేమాధికారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

టీజీహెచ్‌ఎంఏ క్యాలెండర్ ఆవిష్కరణ

కంది, జనవరి2: తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీజీహెచ్‌ఎంఏ) నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను డీఈవో విజయకుమారి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి సచ్చిదానందరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అమృత్, భాస్కర్, శ్రావణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, జగదీశ్వర్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో

ప్రత్యేక ప్రార్థన దినం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సంగారెడ్డి రూరల్, జనవరి 2: తెలంగాణ ప్రార్థన దినోత్సవాన్ని ఈ నెల 5న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి శివారులోని రాక్ చర్చిలో మంగళవారం పాస్టర్ యేసుపాల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ ప్రార్థన మందిరానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బిల్లిగ్రహం కుమార్తె అన్నె గ్రాహం లోట్ హాజరవుతున్నారని, అదే విధంగా మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు తదితరులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రార్థన మందిరానికి అన్ని వర్గాల బిషప్‌లు, రెవరెండ్‌లు, పాస్టర్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాక్ చర్చి పాస్టర్‌లు సాలెము రాజు, కుమార్, అమృతరాజ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దస్తూరి పోటీలు

సంగారెడ్డి అర్బన్, జనవరి 2: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 6,7 తరగతులు చదువుతున్న విద్యార్థులకు తెలుగులో దస్తూరి పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 5న అన్ని మండల స్థాయిల్లో, 8న డివిజన్ కేంద్రాల్లో, 10న జిల్లాస్థాయిలో దస్తూరి పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పోటీల్లో విజేతలకు డివిజనల్, జిల్లాస్థాయిలో నగదు రూపేణా బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. దస్తూరి పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని ప్రధానోపాధ్యాయులను డీఈవో విజయకుమారి ఆదేశించారు.

'కొండాపూర్' టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొండాపూర్, జనవరి 2: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ (టీపీటీఎఫ్) కొండాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తొగర్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో భీంసింగ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సోమశేఖర్, ప్రధానోపాధ్యాయుడు పండరి నాయక్, మండల అధ్యక్షుడు ఐ.సంగ్‌శెట్టి, ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింలు, మల్లేశం, లక్ష్మీనారాయణ, రాజు, విజయలక్ష్మి, కవిత, రాయప రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో భీంసింగ్

'ప్రభుత్వ పథక సేవకులను కార్మికులుగా గుర్తించాలి'


మాట్లాడుతున్న రాజయ్య

కంది, జనవరి 2: దేశవ్యాప్తంగా ప్రవేశపెడుతున్న వివిధ పథకాల్లో పని చేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. సాయిలు మాట్లాడుతూ వివిధ స్కీంల్లో పని చేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఎన్‌హెచ్ఎం, సర్వశిక్షా అభియాన్ వంటి వాటిల్లో పని చేసే వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లు 106రోజుల పాటు సమ్మె చేసి రూ.6వేల నెలసరి వేతనాన్ని సాధించుకోగా ప్రభుత్వం అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఆశా వర్కర్లచే వెట్టి చాకిరి చేయించుకుంటూ పని తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు.

సంగారెడ్డిలో

సంగారెడ్డి రూరల్, జనవరి 2: స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 18 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. సమ్మెలో భాగంగా ఈ నెల 5వ తేదీన జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నారాయణఖేడ్
• నారాయణఖేడ్ • మనూరు • కంగ్టి
• కల్హేర్ • సిర్గాపూర్ • నాగల్‌గిద్ద

అసంపూర్తిగా అదనపు గదుల పనులు



బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఆగి పోయిన అదనపు గదుల నిర్మాణం

నారాయణఖేడ్, జనవరి 2: విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదులను నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు అసంపూర్తి దశలో నిలిచి పోవడంతో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు, ఉర్దు, ఆంగ్ల మాధ్యమాలకు సంబంధించి తరగతులు ఆరు నుంచి పది వరకు కొనసాగుతున్నాయి. పాఠశాల మొత్తంలో 817 మంది బాలికలు మూడు మాధ్యమాల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు.

• అవస్థల్లో విద్యార్థులు

అయినప్పటికీ బాలికల అవసరాలకు అనుగుణంగా తరగతి గదులు లేక పోవడంతో ప్రభుత్వం అదనపు గదుల నిర్మాణం కోసం రూ.58 లక్షలు మంజూరు చేసింది. ప్రస్తుతం ఉన్న 14 గదులకు తోడు అదనంగా పది గదులను నిర్మించడానికి నిధులు మంజూరు చేయడంతో గత సంవత్సరం జూన్‌లో స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పనులను ప్రారంభించారు. పునాదుల వరకు పనులు వేగవంతంగా జరిగినప్పటికీ అనంతరం నిలిచి పోయాయి. ఏడాది కాలంగా పనులు అసంపూర్తి దశలో ఆగి పోవడంతో బాలికలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అసంపూర్తి దశలో నిలిచి పోయిన అదనపు గదుల పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరుతున్నారు.

పనులు పూర్తయితే సౌకర్యంగా ఉంటుంది



పాఠశాల విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులు పూర్తి అవుతే ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల హెచ్‌ఎం దిల్‌దార్ అహ్మద్ అన్నారు. ప్రస్తుతం మూడు మాధ్యమాలలో తరగతులు కొనసాగుతున్నందున తరగతుల అవసరాలకు అనుగుణంగా గదులు లేవని , అందువల్ల నిర్మాణం పనులు పూర్తి చేయిస్తే బాగుంటుంది. విద్యార్థినిల సంఖ్య కూడా అధికంగా ఉన్నందున అదనపు టాయిలెట్ బ్లాకు నిర్మాణం పనులు కూడా చేయించాలి.

– దిల్‌దార్ అహ్మద్, హెచ్‌ఎం

'ఆరోగ్యం అందరి హక్కు'

కల్హేర్, జనవరి 2: ఆరోగ్యం అందరి హక్కు అని దీని కోసం ప్రజలను వ్యాధులపై అవగాహన పరచాలని కల్హేర్ పీహెచ్‌సీ వైద్యాధికారి మనోహర్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు పక్షవాత నివారణ మరియు నియంత్రణ కార్యక్రమంపై సర్పంచులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లకు అవగాహన ఏర్పాటు చేశారు. ముఖ్యంగా నేడు అత్యధికంగా నోటిక్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెపోటు, పక్షవాతం తదితర వ్యాధుల నివారణకు ప్రజలను అవగాహన కల్పించాలని వైద్యాధికారి కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సీహెచ్‌వో నారాయణ, ఫార్మాసిస్టు ఎంఎ జబ్బార్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగిన వారాంతపు సంత

నారాయణఖేడ్, జనవరి 2: నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్దార్ మైదానంలో మంగళవారం ప్రశాంతంగా వారాంతపు సంత కొనసాగింది. నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించే వారాంతపు సంత విషయంలో గత నెల నుండి ఆందోళనలు కొనసాగినప్పటికీ గత వారం నుంచి ప్రశాంతంగా సంత కొనసాగుతుంది. నారాయణఖేడ్ పట్టణంలో వారాంతపు సంతకు స్థలం లేక పోవడంతో రాజీవ్ చౌక్ నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా శివాజీ చౌక్ వరకు కొనసాగించే వారు. రోడ్డుపై సంత నిర్వహించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనికి తోడు పట్టణంలో రైతు బజార్ నిర్మించినందున రైతులు బజారోతో పాటు సమీపంలోని తహసీల్దార్ మైదానంలోకి మార్చాలని గ్రామ పంచాయతీ వారు తీర్మానం చేశారు. దీంతో మొదటి మూడు వారాలు ఆందోళనలు, బంద్‌లు కొనసాగించినప్పటికీ గత వారం నుంచి సంత తహసీల్దార్ మైదానంలో ప్రశాంతంగా కొనసాగుతుంది. సంతకు వచ్చే వ్యాపారుల సౌలభ్యం కోసం కూడా గ్రామ పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

'షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి'

కంగ్టి, జనవరి 2: కల్లుగీత కార్మికుల ఉపాధికి, గౌడ కులస్థుల సంక్షేమానికి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కంగ్టిలో నిర్వహించిన గౌడ కులస్థుల మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీంరా గ్రామంలోని గౌడ కులస్థులకు ప్రభుత్వం రూ.30 లక్షల రుణాలు మంజూరు చేసి ఏడాది గడుస్తున్నప్పటికీ నేటికి రుణం దక్కక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ఈత, తాటి చెట్లపై పన్ను రద్దు చేయడం అభినందనీయమన్నారు.

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

• ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నిజాంపేటలో డబుల్‌బెడ్‌రూం గృహాల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి 2: పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని నిజాంపేటలో డబుల్‌బెడ్‌రూం గృహాల నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పేదలకు అన్ని హంగులతో డబుల్‌బెడ్‌రూం గృహాలను నిర్మించి ఇవ్వనున్నామన్నారు. ఈ గృహాలు అర్హులైన వారికే అందిస్తామన్నారు. ఒక్కొక్క గృహాన్ని రూ.5 లక్షల 6 వేలతో నిర్మించి ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ మోహన్, ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్టీయు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం నారాయణఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను అభినందించారు.

ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు

నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా వైద్యశాలను మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సాధారణ ప్రజల మాదిరిగా వైద్యశాలలో వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే కొద్దిగా నలతగా ఉండడంతో వైద్యుల ద్వారా పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతం మారుమూల ప్రాంతంలో ఉన్నందున ప్రజలకు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.

దర్గాలో ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని జూజాల్‌పూర్‌లో నిర్వహించిన గట్టు మొలాలి దర్గా ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

'ట్రాఫిక్ నియంత్రణ చర్యలతో ఖేడ్ బస్టాండుకు పూర్వ వైభవం'



ప్రయాణికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్న డీఎస్పీ యాదగిరి రాజు

నారాయణఖేడ్, జనవరి 2: పోలీసులు అధికారులు నారాయణఖేడ్ పట్టణంలో ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ చర్యలు చేపట్టడంతో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో ప్రయాణికుల సౌలభ్యం కోసం 20 సంవత్సరాల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్టీసీ బస్టాండును నిర్మించారు. అప్పట్లో ఆర్టీసీ ఎర్నింగ్స్ విభాగం బస్టాండు ఆవరణలో ఉండడంతో ప్రతి బస్సు బస్టాండులో నిలిపి ఉంచే వారు. శాఖ పరమైన సమస్యలతో ఆర్టీసీ అధికారులు ఎర్నింగ్స్ విభాగాన్ని డిపో ఆవరణలోకి మార్చడానికి తోడు బస్టాండులో ఉన్న క్యాంటిన్‌ను తొలగించడం, టాయిలెట్స్ తాగునీటి వసతి లేక పోవడానికి తోడు కంట్రోలర్ కూడా అందుబాటులో లేక పోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ బస్టాండు అలంకార ప్రాయంగా మారింది.

ఫలితంగా ప్రయాణికులు రాజీవ్ చౌక్ నుంచే రాకపోకలు కొనసాగించే వారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని పోలీసులు ప్రతి బస్సు బస్టాండులోనే నిలిపి ఉంచాలని రాజీవ్ చౌక్ వద్ద కొద్ది సేపు మాత్రమే నిలిపి ఉంచాలని ఆదేశించడంతో అన్ని బస్సులు బస్టాండులోకి వెళ్తుండడంతో మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. బస్సులు బస్టాండులోకి వెళ్తున్నప్పటికీ బస్టాండులో తాగునీటి వసతి, టాయిలెట్స్ సౌకర్యం ఇతర సదుపాయాలు లేవని, ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం డీఎస్పీ యాదగిరి రాజు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నరేందర్ బస్టాండులోకి వెళ్లి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడమే కాకుండా స్థానిక వ్యాపారుల ద్వారా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సన్మార్గంతోనే జీవితానికి సార్థకత

• గురు బసవ పట్టదేవరు

కంగ్టి, జనవరి 2: ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడుచుకున్నప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని కర్ణాటకలోని బాల్కి పీఠాధిపతి గురు బసవ పట్టదేవరు అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని నాగూర్(బి)లో నిర్వహించిన బసవలింగ పట్టదేవరు మాతృమూర్తి భగిరథీబాయి సంస్మరణ సభలో ఆయన పాల్గొని ప్రవచనం చేశారు. దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడానికి తోడు తల్లిదండ్రులకు సేవ చేయాలన్నారు. తల్లిదండ్రుల సేవే పరమాత్ముని సేవ అన్నారు. ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వడంలోనే నిజమైన దైవభక్తి దాగి ఉంటుందన్నారు. సిరి సంపదలు ఎంత ఉన్న దైవ చింతన లేకుంటే వ్యర్థమేనన్నారు. సమసమాజ స్థాపనకు కృషి చేసిన బసవేశ్వరుడు అడుగు జాడల్లో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాల్కి విద్యా సంస్థల విద్యార్థులు కన్నడ రూపకంతో ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరణమ్మ, రాజు, బసవలింగ పట్టదేవరు, కాడుదే, సోమనాథ్, కాడుదే సంగప్ప పాల్గొన్నారు.

కార్లో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు

మనూరు/నాగల్‌గిద్ద, జనవరి 2: రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి ప్రమాణాలు పోగొట్టు కుంటున్నారు. మంగళవారం సాయంత్రం కరస్‌గుత్తి నుంచి మోర్గి వరకు రోడ్డు నిర్మాణం కోసం ఒక వైపు తవ్విన గోతిలో అదుపు తప్పి కారు అందులో పడి తీవ్ర గాయాలకు గురైన సంఘటన ఇది. కార్లో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో '108'లో వారిని నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నాగల్‌గిద్ద నుంచి జమ్గి బాడర్ తండా వరకు రూ.20 కోట్లతో రోడ్డు వెడల్పు కోసం నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి హరీశ్‌రావు గత ఏడాది క్రితం పనులు ప్రారంభించారు. సంబంధిత కాంట్రాక్టర్లు రోడ్డు వెడల్పు కోసం ఒక వైపు గోతులు తవ్వి వదిలి వేశారు. నెలల గడుస్తున్నా పనులు కొనసాగక పోవడంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి.



కరస్‌గుత్తి నుంచి మోర్గి రూట్లో రోడ్డు నిర్మాణం కోసం తవ్విన గోతిలో పడిన కారు

శిథిలావస్థలో పురాతన బురుజులు

- భయాందోళనలో ఆయా గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ఏడాకులపల్లిలో శిథిలావస్థలో ఉన్న బురుజు

ఝరాసంగం, జనవరి 2: మండల పరిధిలోని ఏడాకులపల్లి, జీర్లపల్లి గ్రామాల్లో ఉన్న పురాతనమైన బురుజులు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదఘంటికలను మోగిస్తున్నాయి. గతంలో కురిసిన భారీ వర్షాలకు బురుజులు పూర్తిగా దెబ్బతిని కొంత భాగం కూలిపోయాయి. శిథిలావస్థలో ఉన్న బురుజులు ఎప్పుడు కూలుతాయోననే భయందోళనలో ఆయా గ్రామాల ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఏడాకులపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో ఉన్న పురాతన బురుజు ఒక వైపు పూర్తిగా కూలిపోయింది. ఈ బురుజుతో ప్రమాదం ఉందని గ్రామానికి వచ్చిన అధికారులకు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత నాలుగు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షానికి ఒక వైపు పూర్తిగా పడిపోయింది. అప్పట్లో ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి కూలిన బురుజును పరిశీలించి దీన్ని తొలిగిస్తామని ప్రజలకు అప్పట్లో హామీనిచ్చారు. ప్రమాదం జరిగి ప్రాణాలు గాల్లో కలుస్తే తప్ప అధికారులు ఈ బురుజును తొలిగించరా అని ఆ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో గిరిధర్ ఎక్స్‌ప్లోజివ్ కర్మాగారం ప్రతి రోజు బ్లాస్టింగ్‌లు చేపట్టడంతో బురుజుకు మరిన్ని పగుళ్లు ఏర్పడడంతో ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ కర్మాగారంతో పురాతన బురుజే కాకుండా ఇళ్లు, వ్యవసాయ బోర్లు దెబ్బతింటున్నాయని వారు వాపోయారు. ఈ విషయం అధికారులకు తెలియజేసిన పట్టించుకునే నాథుడే లేకుండా పోయారన్నారు. అదే విధంగా మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో ఉన్న పురాతన బురుజు కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఈ బురుజు కూడా ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని గ్రామస్థులు తెలిపారు. ఆయా గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న పురాతన బురుజులను తొలిగించాలని గ్రామస్థులు కోరుతున్నారు

శిథిలమైన బురుజును తొలిగించాలి



గ్రామంలో ఇళ్ల మధ్యన ఉన్న శిథిలావస్థకు చేరిన బురుజును వెంటనే తొలిగించాలి. ఈ బురుజు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు బురుజుకు ఉన్న రాళ్లు పడుతున్నాయి. తమ గ్రామానికి కొద్దిదూరంలో గల గిరిధర్ కర్మాగారం వారు బ్లాస్టింగ్‌లు చేపట్టడం వల్ల బురుజుకు మరింత పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ విషయం పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు.

– లాజర్, ఏడాకులపల్లి

ఎమ్మెల్సీకి డీఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న డీఎస్పీ నల్లమల రవి

జహీరాబాద్, జనవరి 2: పట్టణంలోని ఎమ్మెల్సీ స్వగృహంలో మంగళవారం డీఎస్పీ నల్లమల రవి, సీఐ సదానాగరాజులు ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంజోల్ వైజ్యనాథ్, నాయకులు ముత్యాల చందు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం

జహీరాబాద్‌రూరల్, జనవరి 2: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ మున్సిపాలిటీ చెత్తపాలిటీగా మారి అపరిశుభ్రంగా తయారైందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి ప్రజా శ్రేయస్సుకు కాకుండా స్వప్రయోజనాల కోసమే పాకులాడుతుందన్నారు. పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా మురుగు నీరు మొత్తం రోడ్లపైన ప్రవహిస్తుందన్నారు. బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి గుండా వెళ్లే మురుగు కాలువ పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు. ఐడీఎస్ఎంటీ ప్లాట్ల సమస్యలను ఈ రోజు వరకు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ఐడీఎస్ఎంటీ దుకాద సముదాయల ద్వారా వచ్చే ఆదాయం పాలక వర్గం నిర్లక్ష్యంతో మున్సిపాలిటీకి నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మసూద్‌హుస్సేన్, నాయకులు కృష్ణయ్య, యూసుఫ్, శ్రీకాంత్, షరీఫ్, వీర్‌శెట్టి, ప్రకాశ్, వేణుగోపాల్, గాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, భానుచందర్, హసన్‌ఫర్వానా, అమ్జద్‌ఖాన్, కవిరాజు, మాజిద్, జగన్, ఆదర్శ్ జోషి, విజయత్‌కాంత్, ఆమేర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసిన ఎమ్మెల్యే గీతారెడ్డి



నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే గీతారెడ్డి

జహీరాబాద్, జనవరి 2: పట్టణంలోని ఆదర్శనగర్‌లో మంగళవారం ఎమ్మెల్యే జె.గీతారెడ్డి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గీతారెడ్డికి పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలను ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండెం నర్సింలు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ధనసిరి శ్రీనివాస్‌రెడ్డి, రాంలింగా రెడ్డి, బసంతాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిల్ జహంగీర్, నాయకులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిపూలే జయంతి

ఝరాసంగం, జనవరి 2: మండల కేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞాన జ్యోతి పాఠశాలలో మంగళవారం స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, జీకె తదితర అంశాల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగన్న, ఇర్ఫాన్, రత్నం, శ్రీనివాస్, సుజాత, రమేశ్, హేమలత, జ్యోతి, కవిత పాల్గొన్నారు.

'వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి'

కోహీర్, జనవరి 2: జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండెసంబంధిత వ్యాధులు, పక్షవాత నియంత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశవర్కర్లకు, ఏఎన్ఎంలకు డాక్టర్ శ్రీధర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ముక్యాన్సర్, మధుమేహం తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఆశవర్కర్లు గర్భిణుల, బాలింతల వివరాలు ఎప్పటికప్పుడు సంబంధిత వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'మరుగుదొడ్ల నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సీహెచ్ ఎల్లయ్య

ఝరాసంగం, జనవరి 2: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయించాలని ఎంపీడీవో సీహెచ్ ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఎంపీపీ సమావేశమందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామాలను స్వచ్ఛభారత్ కింద తీసుకోవడం జరిగిందన్నారు. ఈ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణంతో కలిగే ప్రయోజనాల గురించి తెలియపర్చాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ కింద 12వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు.

ప్రారంభమైన గ్రామ సభలు

కోహీర్, జనవరి 2: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం మండల పరిధిలోని బడంపేట, బిలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వివిధ సమస్యలపై గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థుల సమక్షంలో చర్చించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు లేని కుటుంబాలు తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సూచించారు. అదే విధంగా సంపూర్ణ పారిశుధ్యానికి గ్రామస్థులు సహకరించాలన్నారు. గ్రామాల్లోని తాగునీరు, మురుగు కాలువలు, విద్యుత్ దీపాలు, సీసీరోడ్లు వంటి తదితర అంశాలపై ఆయా గ్రామసభల్లో చర్చించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామాల సర్పంచులు శంకర్, అశోక్, తరుణింహర్షద్, పూలమ్మ పాల్గొన్నారు.

'మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాలి'

రాయికోడ్, జనవరి 2: రైతులు ప్రతి సంవత్సరం మట్టి నమూనా పరీక్షలు విధిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఏడీఏ కార్యాలయంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతులు ప్రతి సంవత్సరం మట్టి నమూనా పరీక్షలు చేసుకుని వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. రైతులు ఇకముందు ఆధార్‌కార్డు ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. డీలర్లు ఈ–పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సబ్సిడీ ట్రాక్టర్ల కోసం 46దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. పత్తి తీసిన వెంటనే కట్టెను తొలిగించి తగులబెట్టాలన్నారు.

గులాబి పురుగు పత్తిపై తీవ్రంగా ఆశించిందని, అందుకుగాను ఈ పద్ధతిని రైతులు అవలంభిస్తే కొంతమేరైన గులాబి పురుగును నివారించవచ్చన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోహీర్, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) 2018 క్యాలెండర్‌ను మంగళవారం మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణ, మండల ప్రధాన కార్యదర్శి శ్యాంరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై తమ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.



102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లో బాలింతలను ఇంటికి తీసుకెళ్తున్న సిబ్బంది

బాలింతల పాలిట జననీ

- విశిష్ట సేవలందిస్తున్న 102 జననీ అంబులెన్స్
- 25 కి. మీ. ఉచితంగా గమ్యం వరకు చేరవేత
- ఆనందం వ్యక్తం చేస్తున్న బాలింతలు
- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ సేవలు

సిద్దిపేట కల్చరల్, జనవరి2: ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు డెలివరీ చేయించుకునేందుకు ప్రభుత్వం అత్యుత్తమమైన సేవలందిస్తుంది. ఆస్పత్రుల్లో ప్రసూతికి వచ్చే గర్భిణులకు కేసీఆర్ కిట్టుతో పాటు, ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంది. అంతే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయిన బాలింతలను డిశ్చార్జి తరువాత వారి ఇంటికి సురక్షితంగా చేర్చడానికి 102 జననీ అంబులెన్స్ ద్వారా విశిష్ట సేవలందిస్తుంది.

గర్భిణుల తాకిడి



ఈ ఏడాది జూన్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టుతో సిద్దిపేట పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రికి (ఎంసీహెచ్)లో గర్భిణుల తాకిడి పెరిగింది. కేసీఆర్ కిట్టుతో పాటు ఆసుపత్రుల్లో వైద్యులు అందిస్తున్న సేవల తీరుపై ప్రజలకు నమ్మకం కలిగించడంతో గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. రోజు రోజుకూ గర్భిణుల సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో మాతా శిశు ఆస్పత్రి గర్భిణులతో కిటకిటలాడుతోంది.

25 కిలోమీటర్ల పరిధిలో102 సేవలు

మాతా శిశు కేంద్రంలో ప్రసవించి డిశ్చార్జీ తర్వాత బాలింతలను సిద్దిపేట నుంచి 25 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వరకు క్షేమంగా 102 జననీ అంబులెన్స్‌లో గమ్యానికి చేర్చుతున్నారు. గర్భిణులకు పురిటి నొప్పులు వస్తే 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తీసుకురావడం, ప్రసూతి తర్వాత 102 అంబులెన్స్‌లో సురక్షితంగా చేర్చుతుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సహకారంతోనే

నిరుద్యోగులైన ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2016లో సిద్దిపేటకు చెందిన యువకులకు అంబులెన్స్‌లను మంజూరు చేశారు. ఆ అంబులెన్స్‌ల్లో సిద్దిపేట మాతా శిశు కేంద్రానికి వచ్చిన గర్భిణులను డెలివరీ తరువాత సురక్షితంగా చేరవేసేలా బాధ్యతలు అప్పగించారు. ఒక్కో బాలింతను విడిచి పెట్టడానికి గాను అంబులెన్స్‌లో డీజిల్‌తో కలుపుకుని ప్రభుత్వం రూ. 250 చెల్లిస్తుంది.



ఉపయోగకరంగా ఉంది

ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అంతేకాకుండా ఆస్పత్రికి రావడానికి 108 వాహనం, డెలివరీ తరువాత 102 వాహనంలో ఇంటి వద్దకు చేర్చాలన్న ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు రావాలంటే భయంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి లేదు.

– వనిత, బుస్సాపూర్



సౌకర్యంగా ఉంది

సిద్దిపేటలోని మాతా శిశు ఆస్పత్రిలో సౌకర్యాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి. డెలివరీ తరవాత మహిళలను అంబులెన్స్‌లో ఉచితంగా ఉచితంగా ఇంటికి ఆనందంగా ఉంది. ప్రభుత్వం ఇన్ని ఉచిత సౌకర్యాలు కల్పించడం గతంలో ఎప్పుడూ చూడలేదు.

– నవ్య, పాలమాకుల

సురక్షితంగా చేరవేస్తున్నా



గతంలో ఉపాధి లేక పోవడంతో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని విన్నవించుకోవడంతో ప్రభుత్వం అంబులెన్స్ వాహనాలందించి 102 పేరుతో ఉపాధి కల్పించింది. నెలలో సుమారు 400 మందిని ఆస్పత్రిలో ఉన్న రెండు అంబులెన్స్‌ల ద్వారా వారి ఇంటికి చేరుస్తున్నాము. సిద్దిపేట నుంచి 25 కి.మీ మేరకు 102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ద్వారా సేవలనందిస్తున్నాను.

– మోహన్, 102 డ్రైవర్



సిద్దిపేటలోని ఎంసీహెచ్ ఆస్పత్రి

డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పేదోడి కల సాకారం



- సొంతమవుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు
- ఆనందోత్సాహంలో దళితులు
- మంత్రి హరీశ్‌రావు చొరవే అంటున్న దళితులు

చిన్నకోడూరు, జనవరి2: నాడు ఒక వైపు వర్షం పడుతుంటే మరోవైపు గూన పెంకుల సందుల్లోంచి వర్షపు చినుకులు ఇంట్లో పడి ఇల్లంతా ఊరుస్తే ఆ రాత్రంతా భయం భయంగా నిద్రపోయే దుస్థితి. ఇల్లు ఊరిసే చోట గిన్నెలు పెట్టి, ఉరవని స్థలంలో పిల్లలను పడుకోబెట్టి బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీసిన రోజులవి. జోరువాన కురిస్తే ఇల్లు ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన దళిత కుటుంబాల జీవన చిత్రమిది. ఇలాంటి దుస్థితి ఇక ఉండదు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు వీరి జీవన విధానాన్ని మార్చనున్నాయి. వారి సొంతింటి కల నెరవేరనుంది. సిద్ధమైన డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి సొంతం అవుతున్న వేళ మా ఇంటి వెలుగు మంత్రి హరీశ్‌రావు అంటూ పేద దళితులు సంబర పడుతున్నారు.

చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. గతంలో డబుల్‌బెడ్‌రూం పథకంలో ఇళ్లను తొలుతగా తమ గ్రామానికి మంజూరు చేయాలని యువకుడైన దళిత సర్పంచ్ మెట్ల శంకర్ మంత్రి హరీశ్‌రావుకు విన్నవించుకున్నారు. దీంతో హరీశ్‌రావు 35 ఇళ్లను మంజూరు చేశారు. ఇందులో మొదటగా మొత్తానికే ఇల్లు లేనివారు, కిరాయికి ఉంటున్నవారు, గుడిసెలో ఉంటున్నవారి జాబితాను తహసీల్దారు రాజిరెడ్డి పర్యవేక్షణలో రెవెన్యూ బృందం సర్వే నిర్వహించింది. వాస్తవ అర్హులైన పేదవాళ్ల జాబితా రూపొందించి డ్రా తీశారు. అందులో 35 మందిని ఎంపిక చేశారు. ఈ ఇళ్లను రాజీవ్ రహదారి పక్కన అనంతసాగర్ సరస్వతీ ఆలయం కమాన్‌కు ఎదురుగా నిర్మిస్తున్నారు.



కూలిపోయిన కస్తూరి కనకవ్వ ఇల్లు

ఇప్పటివరకు 30 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 5 చివరిదశ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఎస్సీ కాలనీలోని పేదలు బుర్ర లక్ష్మి, మెట్ల లచ్చవ్వ, కస్తూరి కనకవ్వ, నూనె యాదవ్వ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. సొంతింటి కళ నెరవేరుతున్న వారిని ఆంధ్రజ్యోతి పలకరించగా అభిప్రాయాన్ని వెల్లడించారు.

గూడు లేని మాకు ఇల్లు వస్తుంది

వర్షాలకు ఇల్లంతా ఊర్వడంతో సగం కూలిపోయింది. దాంతో గ్రామంలోని తోట రాములు ఇంట్లో కిరాయికి ఉంటున్నం. నాకు ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు. ఇంకా బిడ్డల పెళ్లిళ్లు కాలేదు చదువుకుంటున్నారు. వాళ్లను సాదడమే కష్టం. ఇప్పుడు మంత్రి హరీశ్‌రావు సారు సొంతిళ్లు కట్టిస్తున్నాడు.

—కస్తూరి కనకవ్వ



అనంతసాగర్ గ్రామంలో ఇళ్ల పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)



కూలిపోయిన యాదవ్వ ఇల్లు

హరీశ్‌రావు సార్ వెలుగు నింపుతుండు

మా ఇళ్లు వర్షాలకు కూలిపోయింది. 10 ఏళ్లు అవుతుంది. కిరాయికి ఉంటున్నాము. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మాకు మంత్రి హరీశ్‌రావు సార్ డబుల్‌బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇస్తుండ్రు. మాకు చాలా సంతోషంగా ఉంది. మా బతుకుల్లో మంత్రి హరీశ్ రావు సార్ వెలుగు నింపుతుండు.

—నూనె యాదవ్వ

దళితుల బతుకుల్లో మార్పు



ఇదంతా మంత్రి హరీశ్‌రావు చలవే. ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తూ వారికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. నా హయాంలో పూర్తి కావడం ఆనందంగా ఉంది. మరో 25 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పేదోడి ఇంట వెలుగుల పంట పండబోతోంది. ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను త్వరలో మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

– మెట్ల శంకర్, సర్పంచ్



మెట్ల లక్ష్మి ప్రస్తుత ఇల్లు

హరీశ్‌రావు సార్ పుణ్యమే

మాది రేకుల ఇల్లు. మేము జీవనం సాగించడమే చాలా కష్టం. నాకు ఇద్దరు కొడుకులు, ఒకడు ఐదో తరగతి, మరొ ఈ మధ్యే బడికెళ్తున్నాడు. నా భార్య, నేను కూలికి వెళ్తేనే కడుపు నిండుతుంది. మాకు సొంతంగా ఇల్లు కట్టుకునే స్థోమత లేదు. అలాంటి మాకు మంత్రి హరీశ్‌రావు సార్ ఇల్లు కట్టించి ఇస్తుండంటే.. అదంతా ఆ సార్ పుణ్యమే. మేము ఎన్నటికీ సార్‌ను మరువలేం.

– మెట్ల లక్ష్మి

పీహెచ్‌సీలో తలదాచుకుంటున్నాం

ఇల్లు ఎప్పుడో కూలిపోయింది. కూలీకి పోయి బతుకుతున్నం. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక్క కొడుకు. వాళ్లను పోషించడమే కష్టం. ఇల్లు ఎక్కడ కిరాయికి దొరకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో తలదాచుకుంటున్నం. అలాంటి మాకు సొంతిళ్లు వస్తుందంటే మా సంతోషం అంతా ఇంతా కాదు. అదంతా సర్కార్ మాపై చూపిన దయ. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో మాకు ఇల్లు వస్తుంది.

—బుర్రలక్ష్మి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాత్కాలికంగా నివాసముంటున్న బుర్రలక్ష్మి



ధీశాలి సావిత్రీబాయి పూలే

- పురుషాధిక్య సమాజంపై పోరు బావుటా
- మహిళా అక్షరాస్యత, సాధికారతకు కృషి
- దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు
- నేడు 187వ జయంతి


బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించి, పూనెలో పాఠశాల స్థాపించి మహిళల సాధికారతకు కృషి చేసిన సావిత్రి బాయి 187వ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం...



అక్కన్నపేట, సిద్దిపేట రూరల్, జనవరి2: అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే చూపిన బాటలో మహిళా సాధికారత కోసం నడుం బిగించిన ధీశాలి సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రి బాయి బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కంకణ బద్దులయ్యారు. అప్పటి పురుషాధిక్య సమాజం నుంచి ముఖ్యంగా అగ్ర వర్ణాల పెద్దల నుంచి అనేక అవమానాలు, చిత్కారాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఆ ధీర వనిత వెను తిరిగి చూడలేదు. 18 వ శతాబ్దంలో మహిళలను వంటింటి కుందేళ్లుగా భావించే రోజుల్లో వారిని అతి కష్టం మీద గడప దాటించి, బడిలో చేర్పించి అక్షరాలు నేర్పించారామే. 1948లో మహరాష్ట్రలోని పూనె పరిధిలోని బుధవార్ పేటలోని పాఠశాలలో దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చేరారు. అదే సంవత్సరం మే 15న పూనెలోనె మరో పాఠశాలను స్వయంగా ప్రారంభించారు. ఆమెవెంట సుగుణబాయ్, ఫాతిమ అనే ఉపాధ్యాయులు ఉండేవారు. మహిళలకు విద్యా బుద్దులు నేర్పడమే కాకుండా సావిత్రి బాయి సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భర్త చనిపోయిన స్త్రీలకు శిరోముండనం చేయించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.

దాడులకు వెరువకుండా

సాంప్రదాయం, సాంస్కృతి పేరిట మహిళలను కట్టు బానిసలుగా చూసే పురుషాధిక్య అగ్రవర్ణ సమాజం సావిత్రి బాయి సంస్కరణలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆమెపై పలువురు దాడులు చేశారు. సావిత్రిబాయిపూలే వాటికి వెరవలేదు. పూలే దంపతులకు పిల్లలు లేక పోవడంతో ఓ బ్రాహ్మణ స్త్రీకి జన్మించిన అనాథ బాలుడు యశ్వంత్‌ను దత్తత తీసుకుని చదవించి డాక్టర్‌ను చేశారు. జ్యోతిరావు పూలే మరణాంతరం సావిత్రిబాయి, యశ్వంత్ కలిసి పూలే సత్యశోధక సమాజ్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. ప్లేగు వ్యాధితో బాధ పడుతున్న వేలాది మందికి చికిత్స అందించిన సావిత్రి బాయి అదే వ్యాధితో 1897 మార్చి 10న కన్నుమూశారు.



జ్యోతిబాపూలే

రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు

సావిత్రిబాయి పూలే మహరాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె కుటుంబానికి తెలంగాణలో బంధువులు కూడా ఉన్నారు. సావిత్రి బాయి 9సంత్సరాల వయస్సులో 12 ఏళ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహం చేసుకున్నారు. ఆమె జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. ఆమె పాఠశాలను ప్రారంభించన్నపుడు తన వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే. 1854లో కావ్యఫూలే, 1891లో పావన కాశీ సుభోధ్ రత్నాకర్ అనే కవితా సంపుటిలను ప్రచురించారు.



ఆమె సేవలు చిరస్మరణీయం

సావిత్రి బాయి గొప్ప సంఘ సంస్కర్త, సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సామజిక దురాచారాలపై పోరాడారు. ముఖ్యంగా మహిళల అక్షరాస్యత కోస ఏనలేని కృషి చేశారు. మహిళా లోకానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.

- రమ్య, ఆర్ఐ, అక్కన్నపేట

ఆదర్శమూర్తి సావిత్రీబాయి

భారతదేశ చరిత్రలో మొదటి ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే నేటి యువతులకు ఆదర్శమూర్తి. ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఖ్యాతి గాంచిన సావిత్రిబాయి జయంతిని జ్ఞాన దినంగా ప్రభుత్వం ప్రకటించాలి.



– జూపల్లి పద్మ, ఉపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడకపల్లి గ్రామం

పూలే చూపిన బాటలో నడవాలి



మహిళల అభ్యున్నతికి పాటు పడిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే. 18వ శతాబ్దంలో పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా మహిళల కోసం గలం విప్పిన ధీర వనిత. ఆమె నింపిన స్ఫూర్తితోనే మహిళల్లో అక్ష్యరాస్యతకు బీజం పడింది. ఆమె చేసిన సేవలు చీరస్థాయిగా నిలిచి పోయాయి. సావిత్రి బాయి చూపిన బాటలో మహిళలంతా ముందు సాగాలి.

– మంగ, ఎంపీపీ, హుస్నాబాద్

మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రి బాయి పూలే మహిళల పాలిట ప్రత్యక్ష దైవం. పురుషాధిక్య సమాజంలో మహిళల హక్కుల కోసం ఆమె తుది శ్వాస వీడే వరకు పోరాడారు. అత్యున్నత భారతీయ మహిళల్లో ఆమె స్థానం ప్రత్యేకమైంది. మహిళలంతా ఆమెను ప్రత్యేకంగా ఆదర్శంగా తీసుకోవాలి.

– విజయలక్ష్మి, సర్పంచ్, మీర్జాపూర్



పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. మహిళల కోసం పాఠశాల ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేది. నాడు ఆమె కృషి ఫలితమే ఇవాళ నేను అక్షరాస్యురాలిగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగస్తురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

– యమున, అంగన్‌వాడీటీచర్

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
2. శీర్షికా పద్ధతిలో లోపం
   1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
   2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
   3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
   4) పైవన్నీ
3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
   1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
   2) విద్యార్థికి విసుగు రావచ్చు
   3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
   4) మనో వైజ్ఞానికంగా తగినది
4. శీర్షికా పద్ధతిలో లాభం?
   1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
   2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు
5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
   1) మనో వైజ్ఞానిక ఆధారాలు
   2) అభ్యసన అనుభవాలు
   3) భాషా శైలి 4) విజయ జ్ఞానం
6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
   1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
   2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
   3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
   4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి
7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
8. కిందివాటిలో రచయిత లక్షణం?
   1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
   2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
   3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
   4) పైవన్నీ
9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
   1) ఉపయోగితా సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
   4) విరామ సమయ సద్వినియోగ సూత్రం
10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
    1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
    3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి
11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
    1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
    3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3
12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 140 మార్కులు
    3) 110 మార్కులు 4) 120 మార్కులు
13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 1200 మార్కులు 2) 300 మార్కులు
    3) 250 మార్కులు 4) 350 మార్కులు
14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 150 మార్కులు
    3) 200 మార్కులు 4) 50 మార్కులు
15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 40 మార్కులు 2) 100 మార్కులు
    3) 150 మార్కులు 4) 50 మార్కులు
16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
    1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి
17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
    1) చారిత్రక 2) శీర్షిక
    3) ఏక కేంద్ర 4) శాఖాంతర
18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
    1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
    2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
    3) గెస్టాల్ట్ వాదం
    4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏకకేంద్ర
    3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి
20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్ర
    3) రుతు క్రమ 4) సమైక్య
21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్రక
    3) రుతు క్రమ 4) సమైక్య
22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
25. COPES ముఖ్య ఉద్దేశం?
    1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
    2) మౌళిక భావనలను పెంపొందించడం
    3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం
26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
    1) లాటిన్ 2) గ్రీక్
    3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం
28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
    2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) వెన్నింగ్ హామ్
    3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్
31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
    1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
    3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్
33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
    1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977
34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
    1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
    3) సామాజిక వనరుల సద్వినియోగం
    4) చిన్న కుటుంబ భావన
35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
    1) 80, 20 2) 20, 80
    3) 70, 30 4) 50, 50
36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
    1) 3 2) 5 3) 7 4) 10
37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
    1) కొఠారి కమిషన్
    2) మాధ్యమిక విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ
38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
    1) కృత్య కేంద్రీకృత సూత్రం
    2) సమైక్యతా సూత్రం
    3) అనుభవ సామర్థ్యం సూత్రం
    4) వ్యవస్థీకరణ సూత్రం
39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
    1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం
40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
    1) అనుభవ సామర్థ్య సూత్రం
    2) వ్యవస్థీకరణ సూత్రం
    3) దూరదృష్టి సూత్రం
    4) పరిరక్షణ సూత్రం




ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
    1) వ్యవస్థీకరణ సూత్రం
    2) అనుభవ సామర్థ్య సూత్రం
    3) మార్పునకు అనువుగా ఉండటం
    4) ఏదీ కాదు
42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
    1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి
43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
    1) ఏక కేంద్ర 2) చారిత్రక
    3) ప్రక్రియ 4) శీర్షిక
44.అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి
45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి
46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
    1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
    1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
    3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి
48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
    1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి
49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
    1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
    3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి
50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం

చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET 11.15,8.00,10.40
PVR INORBIT MALL 10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
PVR బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis KUKATPALLY ఎ/సి - 11.10,4.50,10.30
PVR CENTRAL MALL పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
PVR FROUM MALL 10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR 10.30,1.20,3.40,7.15
INOX ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
INOX కాచిగూడ - 1.15,7.20	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
ASIAN CINEPRIDE 11.30,2.45,6.30,9.45	BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN MULTIPLEX - 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAHENSHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30	Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN MULTIPLEX KUKATPALLY కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
ASIAN 10.30,4.40,7.30,10.30	Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis ATTAPUR 10.30,1.20,7.30,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 11.30,6.30	TIVOLI - 11.00,4.45,7.40,10.20
PVR INORBIT MALL 11.00,4.30,11.00	Cine Planet 10.35,1.20,7.35,10.20
PVR BK COMPLEX బంజారాహిల్స్ 11.00,7.25	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR CENTRAL MALL 11.30,5.15,11.00	11.15,2.15,9.15
PVR FROUM MALL 1000,1.15,4.30,7.45,11.00	Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
	ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
	GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX 11.00,2.30,6.00,9.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX 10.00,3.10,10.10,	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00


సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్
రాజా డీలక్స్ - కరీంనగర్	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శాంతి 70 - మరిపెడ
వెంకటేశ్వర - నల్గొండ	వెంకటరమణ - జడ్చర్ల
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్	వెంకటేశ్వర - తిరుమలగిరి
రంగ 70 ఎ/సి - వనపర్తి	సాయికృష్ణ 70 - పరిగి
మహేశ్వరి - నారాయణపేట	శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
నవరంగ్ 70 - గద్వాల్	సంతోష్ - రామాయంపేట
భువనేశ్వరి 70 - ఐజ	శివరామకృష్ణ - వేములవాడ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	మహేశ్వరి - రాయికల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్
బాలాజి 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి - నారాయణపేట
దుర్గ కెంపి 70 ఎ/సి - జగిత్యాల	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మాధవ్ 70 ఎ/సి - ఐజ	రంగ 70 ఎ/సి - వనపర్తి
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల	మరియు మీ అభిమాన థియేటర్లలో

RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
PRASADS PVR INOX Cinépolis TIVOLI Cine Planet ASIAN GEETHA
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE



వెండివెలుగుల చంద్రుడు.. ఎవరిపైనో కోపగించుకున్నట్టు మంగళవారం సాయంత్రం కోమటిచెరువు వద్ద ఎర్రగా కనిపించాడు. –సిద్దిపేట ఫొటోగ్రాఫర్

బీమా కోరేగావ్‌లో

'దళితులపై దాడి సిగ్గుచేటు'

గజ్వేల్, జనవరి 2: మహారాష్ట్రలోని బీమా కోరేగావ్‌లో దళితులు చేపట్టిన విజయ యాత్రపై దాడి సిగ్గుచేటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులను మనుషులుగా చూడడానికి నిరాకరిస్తూ అణిచి వేసి పిష్వబ్రాహ్మణ సైన్యంపై మహర్ సైన్యం యుద్ధం చేసి పిష్యాలను ఓడించి 200సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా దేశవ్యాప్తంగా వివిద ప్రాంతాల నుంచి తరలివచ్చిన 20లక్షల మంది దళిత బహుజనుల విజయయాత్రను నిర్వహించి మహర్ సైనికులను స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజనులు వీరుల చరిత్రను స్మరించుకునేందుకు వస్తే ఓర్వలేక చేపట్టిన దాడి సరికాదన్నారు. నేటి మహారాష్ట్ర బంద్‌కు డీపీఎఫ్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ౘైర్మన్, పాలకమండలిని నియమించడం పట్ల డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనవెంట డీబీఎఫ్ నాయకులు ఏగొండస్వామి, కిరణ్ తదితరులున్నారు.

'సావిత్రిబాయి జయంతిని

ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి'

గజ్వేల్‌టౌన్, జనవరి 2: సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని డీబీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయినీ అయిన సావిత్రిబాయిపూలే జన్మించిన జనవరి 3ను ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్

బీజేపీ అధికారంలోకి వచ్చాకే

ఉగ్రవాదం తగ్గుముఖం

బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్‌విజయ వర్గీయ

సిద్దిపేట అర్బన్, జనవరి 2: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్‌విజయ వర్గీయ అన్నారు. మంగళవారం సిద్దిపేట శివారులోని పొన్నాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. త్వరలో తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతుందని, అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం కొత్తతరం వైపు చూస్తోందని, అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీని ఘనవిజయంతో గెలిపించారన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయంతో 8లక్షల మంది ముస్లిం మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడంతో పాకిస్తాన్ వెనక్కి తగ్గిందన్నారు. జీఎస్టీ నోట్ల రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు బీజేపీ చేయడం వల్లనే దేశ జీడీపీ అభివృద్ధి వైపు పయనిస్తోందన్నారు. 2025లో అభివృద్ధిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలకు వరం అన్నారు. ఇంతకు ముందు మహిళలు హజ్ యాత్రకు వెళ్లేవారు కాదని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే వారు కూడా వెళ్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ జంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తమ్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి పాపారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరావు, విద్యాసాగర్, గుండ్ల జనార్ధన్, దూది శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





మోతీమాత జాతరలో భక్తులు.. అమ్మవారికి హారతినిస్తున్న గీతారెడ్డి.
సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, హాజరైన ఎమ్మెల్సీ రాములునాయక్

మోతీమాత జాతరకు పోటెత్తిన భక్తులు

జహీరాబాద్ రూరల్, జనవరి 2: గిరిజనుల ఆరాధ్య దైవం మోతీమాత దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలో మోతీమాత 23వ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన వేడుకలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయం సమీపంలోని వ్యవసాయ పొలాల్లో గుడారాలు వేసుకుని అక్కడే వంటలు వండి ఊరేగింపుతో తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. జాతరకు విచ్చేసిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గీతారెడ్డి మాట్లాడుతూ, గతేడాది తీవ్ర అనారోగ్యానికి గురైన తనకు మోతీమాత ఆశీర్వాదం వల్ల పునర్జన్మ లభించిందని అన్నారు. ఇక్కడ రూ.17 లక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్యూనిటీ భవనం నిర్మిస్తే ప్రస్తుత పాలకులు ఇంకా ప్రారంభించలేదని ఆరోపించారు. కాగా, జాతరకు ఎమ్మెల్సీలు ఎండీ ఫరీదుద్దీన్, రాములునాయక్ హాజరయ్యారు. మోతీమాత దర్శనం అనంతరం మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని, రూ.1.10 కోట్లతో ఇక్కడ త్వరలో బంజారాభవన్ నిర్మిస్తామని తెలిపారు. జాతర కోసం మంత్రి హరీశ్‌రావు రూ.5 లక్షలు ఉదారంగా అందజేశారని తెలిపారు. ఉత్సవాలకు కర్ణాటకలోని చించోలి ఎమ్మెల్యే ఉమేష్‌జాదవ్, ఆర్డీవో అబ్దుల్ హమీద్, డీఎస్పీ నల్లమల రవి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, టీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.



హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి



లచ్చవ్వకు కొత్త దుస్తులు అందజేస్తున్న గౌతమి తదితరులు

లచ్చక్కను చేరదీసిన జడ్పీటీసీ గౌతమి

దుబ్బాక, జనవరి 2: పేరు లచ్చవ్వ. తెలంగాణ అంటే పిచ్చి ప్రేమ. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆమె లాఠీదెబ్బలను సైతం చవిచూసింది. మంత్రి హరీశ్‌రావు అంటే అమితమైన ప్రేమ. అందరూ ఆమెను తెలంగాణ లచ్చక్క అని పిలుస్తారు. అందరికీ ఆమె అంటే అభిమానం. అందరూ తెలిసిన ఆమె మతిస్థిమితం లేనిదానిలా అనాథగా దుబ్బాకలో తిరుగుతుంటుంది. దిక్కూమొక్కూ ఎవరూ లేని ఆమెకు తలా రూపాయి దానం చేస్తారు. ఆ డబ్బులే ఆమెకు తిండిపెడతాయి. ఆమె పరిస్థితిని చూసిన జడ్పీటీసీ సభ్యురాలు గౌతమీ మహేష్ లచ్చక్కను చేరదీశారు. ఆమెకు స్నానం చేయించి కొత్త బట్టలిచ్చారు. చలి నుంచి రక్షణకు స్వెట్టర్, దుప్పటి ఇచ్చారు. రోజూ తమ ఇంటికి వచ్చి భోజనం చేయాలని సూచించారు.



సత్సంగ్‌లో మాట్లాడుతున్న శివాచార్య మహరాజ్

హిందువులు బొట్టు, దైవ నామస్మరణ మరవద్దు

బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మహరాజ్

రేగోడు, జనవరి 2: ప్రపంచంలోని అన్ని జీవరాశుల్లో కెల్లా మానవ జన్మ శ్రేష్టమైనదని బిచ్కుంద పీఠాధిపతి శ్రీ సోమలింగ శివాచార్య మహరాజ్ అన్నారు. మంగళవారం రేగోడు మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో 'ఇంటింటికీ హిందూ ధర్మ ప్రచారం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హిందూ ధార్మిక సత్సంగ్ కార్యక్రమంలో మాట్లాడారు. మనం చేసిన పాప పుణ్యాలే స్వర్ణం, నరకం చూపిస్తాయని అన్నారు. చెడును పక్కనపెట్టి దైవ చింతనతో ధ్యానం చేయాలని సూచించారు. ప్రతి హిందువు కట్టుబొట్టు మరువొద్దని అన్నారు. బొట్టుపెట్టుకుని దైవనామస్మరణ చేయాలని, దైవ దర్శనం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒక గ్రామంలో హిందూధార్మిక సత్సంగ్ నిర్వహిస్తున్నామని సోమలింగ శివాచార్య మహారాజ్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్యారారం సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎల్ఐసీ క్లబ్‌చైర్మన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

బాబా..బాబా బ్లాక్ మ్యాజిక్



▸▸ బురిడీల మాయలో విద్యావంతులు ▸▸ లక్షలు పోగొట్టుకుంటున్న వైనం

▸▸ మంత్రాలకు డబ్బు రెండింతలు అవుతుందని నమ్మకం

▸▸ రోగాలు నయం చేస్తామంటూ బాబాల మోసం

మంత్రాలకు చింతకాయలు రాలవనే నానుడి పూర్వ కాలంలోనే ఉంది. గ్రామాల్లో చేతబడులు నమ్మి నిరక్షరాస్యులు నష్టపోతున్నారనే ఉద్దేశంతో ఆ సూక్తి వాడుకలోకి వచ్చింది. కానీ.. సైన్స్ యుగంలోనూ మంత్రగాళ్లు హల్‌చల్ చేస్తున్నారు. విద్యావంతులు సైతం వారి మాయలో పడుతున్నారు. మంత్రాలకు డబ్బులు రెట్టింపు అవుతాయంటే నమ్మి మోసపోతున్నారు.

బంజారాహిల్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

డబ్బు మీదున్న ఆశతో ధనవంతుల నుంచి పేద, మధ్య తరగతికి చెందిన వారు సైతం బాబాల మాయలో పడి నష్టపోతున్నారు. వీరిలో విద్యావంతులే అధికంగా ఉంటుండం గమనార్హం. నగరవాసుల ఆశలను క్యాష్ చేసుకునేందుకు కర్నాటక, తమిళనాడు, కేరళ నుంచి ప్రత్యేక గ్యాంగ్‌లు ఇక్కడకు దిగుతున్నాయి. అమాయకులను లక్ష్యం చేసుకొని లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నాయి. వరుసగా ఈ తరహా మోసాలు జరుగుతున్నా నగరవాసుల్లో మార్పు రాకపోవడం పోలీసులకు ఆందోళన కలిగిస్తోంది. రైస్ పుల్లింగ్, మంత్రాలు, బ్లాక్ మ్యాజిక్ పేరుతో నేరగాళ్లు మాయ చేసి దోచుకుంటున్నారు.

డబ్బును ఆకర్షిస్తుందంటూ

నగరంలో జరుగుతున్న మోసాల్లో రైస్ పుల్లింగ్ ఈ మధ్య బాగా వెలుగులోకి వచ్చింది. పంచలోహాలతో తయారు చేసిన ఓ పాత్రకు డబ్బులు ఆకర్షించే శక్తి ఉందని ముఠా సభ్యులు అమాయకులకు వల వేసి లక్షలాది రూపాయలు తీసుకొని వాటిని అంటగడుతున్నారు. పంచలోహాలతో తయారు చేసిన పాత్రలను బియ్యంలో ఉంచితే సహజంగా అవి కదులుతూ ఉంటాయి. పాత్ర చుట్టూ బియ్యం చేరుతాయి. ఈ ఆకర్షణ శక్తే మోసగాళ్లకు పెట్టుబడిగా మారింది. బియ్యాన్ని ఆకర్షించినట్టే ధనాన్ని కూడా పాత్ర ఆకర్షిస్తుందని నమ్మబలుకుతున్నారు. అంతే కాదు మ్యాజిక్‌తో డెమో ప్రదర్శన ఇస్తారు. దీంతో అమాయకులు నమ్మి డబ్బులు చెల్లిస్తున్నారు. గతేడాది నోట్ల రద్దు సమయంలో నారాయణ అనే ఓ వ్యక్తి తన వద్ద భారీగా డబ్బు ఉందని ఆదాయపు పన్ను శాఖకు సమాచారం ఇచ్చాడు. దీని తాలూకు ట్యాక్స్ కడతానని చెప్పాడు. తీరా ట్యాక్స్ కట్టే సమయం రావడంతో తనకు కోట్ల రూపాయలు రావాల్సి ఉందని, అవి అందాకా కడతానని అధికారులకు చెప్పాడు. నిర్ఘాంతపోయిన అధికారులు గట్టిగా ప్రశ్నించగా తాను రైస్ పుల్లింగ్ యంత్రాన్ని ఇరవై లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్టు చెప్పాడు. దాని ద్వారా కనీసం వంద కోట్లు వస్తాయంటూ చెప్పడంతో ఆదాయపు పన్ను శాఖాధికారులు ఆశ్చర్యపోయారు. ఇటీవలే రైస్ పుల్లింగ్ పేరుతో మరో ముఠా లక్షల రూపాయలు వసూలు చేసి పోలీసులకు చిక్కారు.

డబ్బు రెండింతలవుతుందట

పేద వాళ్లు డబ్బు గల వారు కావాలని, ధనవంతులు కుబేరులు కావాలని మంత్ర గాళ్లను ఆశ్రయిస్తున్నారు. తాము పూజలు చేస్తే డబ్బులు రెండింతలు అవుతాయని నమ్మబలుకుతున్నారు. ముందుగా కొంత డబ్బును పూజలో పెట్టించి వాటికి తమ డబ్బు కలిపి రెండింతలు అయినట్టు నమ్మిస్తున్నారు. ఆ తరువాత పెద్ద యెత్తున డబ్బు పూజలో పెట్టాక వారిని ఏమార్చి వాటితో పారిపోతున్నారు. లైఫ్‌స్టైల్ మధుసూదన్ ఇంట్లో ఇదే జరిగింది. బెంగళూరుకు చెందిన శివస్వామి పూజలు చేస్తే డబ్బు రెట్టింపుఅవుతుందని తెలుసుకొని మధుసూదన్ అతన్ని నగరానికి రప్పించాడు. అనుకున్నట్టుగానే పూజకు ఏర్పాట్లు చేశారు. శివస్వామి కేవలం ఓ టవల్ మీద పూజలో కూర్చున్నాడు. మొదట లక్షన్నర రూపాయలు పెట్టి పూజలు చేశారు. కొద్ది సేపటికి అవి మూడు లక్షలుగా మారాయి. శివస్వామి కేవలం టవల్ మీదనే ఉండటంతో మోసం లేదని నమ్మారు. వాస్తవానికి శివస్వామి తొడల మధ్య డబ్బును దాచి పూజలు చేస్తూ అందరి దృష్టి మరల్చి వాటిని మధుసూదన్ డబ్బుతో కలిపాడు. ఈ విషయం తెలియక మధుసూదన్ పూజలో కోటిన్నర పెట్టాడు. పూజ పూర్తి చేసిన శివస్వామి మత్తు మందు కలిపిన ప్రసాదం పెట్టి డబ్బుతో ఉడాయించాడు. చివరకు పోలీసుల చాకచక్యంతో అతన్ని పట్టుకొని జైల్లో పెట్టారు. శివస్వామి ఈ తరహాలో అనేక మోసాలు చేసినట్టు దర్యాప్తుతో నిర్ధారణ అయింది.

రోగాలు తగ్గేందుకు

అనారోగ్యం నుంచి కోలుకునేందుకు పాతబస్తీకి చెందిన అనేక మంది మంత్రగాళ్లను ఆశ్రయిస్తున్నారు. వేలాది రూపాయల డబ్బులు ఇచ్చి రోగం నుంచి బయటపడేందుకు పూజలు చేయించుకుంటున్నారు. అడపాదడపా ఇలాంటి మంత్రగాళ్ల లీలలు వెలుగులోకి వచ్చినప్పటికి నగరవాసుల్లో మాత్రం మూఢనమ్మకాల పై విశ్వాసం తగ్గటం లేదు. గతేడాది రోగాలు తగ్గిస్తామని మోసం చేసిన సుమారు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కొందరి పై పీడీ యాక్ట్ కూడా నమోదు చేశారు. అయినా మోసాలు మాత్రం తగ్గడం లేదు. టోలిచౌకికి చెందిన అహ్మద్ రోగాలకు మంత్రాల పేరుతో మహిళలను మోసం చేసి బంగారాన్ని కాజేసాడు. ముగ్గురు మహిళలను ఏమార్చి సుమారు కిలోన్నర బంగారాన్ని తీసుకున్నాడు. రోగం తగ్గకపోవడం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. పాతబస్తీకి చెందిన సయ్యద్ మంత్రించిన నీటి పేరిట స్థానికులను దోచుకున్నాడు చివరకు కటకటాలు లెక్కిస్తున్నాడు.

కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా కోర్టు ప్రాంగణంలో కేక్ కట్ చేసిన ప్రధాన న్యాయమూర్తి

సంగారెడ్డి రూరల్, జనవరి 2 : 2018 నూతన సంవత్సర వేడుకలను సంగారెడ్డిలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి కేక్ కట్ చేసి న్యాయవాదులకు తినిపించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గడచిన 2017 సంవత్సరంలో పాత మంచి జ్ఞాపకాలను మననం చేసుకుంటూ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో కేసుల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్నపాటిల్, ప్రధాన కార్యదర్శి రవీందర్, సంయుక్త కార్యదర్శి అనిల్ పాటిల్, క్రీడల కార్యదర్శి దయాకర్‌రెడ్డి, మహిళా కార్యదర్శి నీలిమ, కార్యవర్గ సభ్యులు పి.శివకుమార్, జనార్దన్‌రావు, నిజామొద్దిన్, సుధాకర్‌గౌడ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టులో కేకును కట్ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి